neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 20 సోమవారం, జూలై 2026 సంపుటి : 15 సంచిక :361 పేజీలు 12 వెల : 5/-


## శాఖాంబరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన ముత్యాలమ్మ వారు

నీలగిరి వార్తనీలగిరి వార్తగిరి వార్త

కాకినాడ - సామర్లకోట కెనాల్ రోడ్డులో ఉన్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారు ఆదివారం ఆషాడం నవరాత్రుల సందర్భంగా భక్తులకు శాకాంబరి అవతారంలో దర్శననిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని వివిధ రకాల కూర గాయలు, ఆకు కూరలతో అలంకరించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించి పూజలు చేశారు.

ఈ శాఖాంబరి అవతారంకు దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పలు రకాల సౌకర్యాలు, తగు ఏర్పాట్లు కల్పించామని ఆలయ కార్యనిర్వాహణాధికారి బిక్కిన వెంకటరాయ చౌదరి తెలిపారు. మొదటి ఆదివారం కావడంతో అమ్మవారి దర్శన నిమిత్తం భక్తులు అధిక సంఖ్యలో హాజరైనట్లు చౌదరి చెప్పారు.



మంత్రికి తెలియకుండానే ఇరిగేషన్ శాఖలో నిర్ణయాలు..

## ఆగ్రహంతో ఉగిపోతున్న ఉత్తమ్

హైదరాబాద్, జులై 18నీలగిరి వార్త

రాష్ట్ర పౌరసరఫరాల శాఖలో ఆ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ప్రాధాన్యం దక్కడం లేదని, ఆయన బైపాస్‌గా మిగిలారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నేరుగా సీఎంవో నుంచి వచ్చే ఆదేశాలను మాత్రమే అధికారులు పాటిస్తున్నారని, వాటికి సంబంధించి మంత్రికి కనీస సమాచారం కూడా ఇవ్వడంలేదని విశ్వసనీయంగా తెలిసింది. ఇందుకు సంబంధించి ఇటీవల సన్నబియ్యం టెండర్లలో తక్కువ ధరకు బిడ్లు దాఖలు కావడంపై విజిలెన్స్ విచారణకు ఆదేశించినట్టుగా సమాచారం. పత్రికల్లో వార్తల ద్వారా విషయం తెలుసుకున్న ఉత్తమ్ తీవ్ర ఆగ్రహంతో ఊగిపోయినట్టుగా తెలి సింది. నా శాఖలో, నాకు తెలియ కుండా విజిలెన్స్ విచారణ ఎలా, ఎవరి ఆదేశాల మేరకు చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం.




# చారిత్రక పర్యటనకు రాష్ట్రపతి...

- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మూడు దేశాల పర్యటనకు శ్రీకారం
- తొలిసారిగా మాల్డోవా, నార్త్ మెసిడోనియాకు వెళ్లనున్న భారత రాష్ట్రపతి
- మూడు దశాబ్దాల తర్వాత రొమేనియాలో ముర్ము పర్యటన
- వాణిజ్యం, పెట్టుబడులే ప్రధాన అజెండాగా ఈ చారిత్రక యాత్ర

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వారం రోజుల విదేశీ పర్యటనకు ఆదివారం బయల్దేరారు. తూర్పు ఐరోపాలోని మాల్డోవా, నార్త్ మాసిడోనియా, రొమేనియా దేశాల్లో ఆమె పర్యటించనున్నారు. భారత రాష్ట్రపతి మాల్డోవా, నార్త్ మాసిడోనియాలకు వెళ్లడం ఇదే తొలిసారి కావడం ఈ పర్యటనకు చారిత్రక ప్రాధాన్యాన్ని ఇచ్చింది. అలాగే, మూడు దశాబ్దాల తర్వాత భారత రాష్ట్రపతి రొమేనియాలో పర్యటించనున్నారు.జులై 19 నుంచి 25 వరకు సాగే ఈ పర్యటనలో భాగంగా మూడు దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడంపై దృష్టి సారిస్తారు. వాణిజ్యం, పెట్టుబడులు, టెక్నాలజీ, వ్యవసాయం, విద్య, వైద్య ఆరోగ్య రంగాల్లో సహకారాన్ని పెంచుకోవడమే లక్ష్యంగా చర్చలు జరుపుతారు. పర్యటన తొలి అంకంలో మాల్డోవా అధ్యక్షురాలు మైయా సాండు ఆహ్వానం మేరకు ఆ దేశంలో పర్యటిస్తారు. అనంతరం నార్త్ మాసిడోనియాకు వెళతారు.ఈ రెండు దేశాల్లోని అధ్యక్షులు, పార్లమెంట్ స్పీకర్లతో రాష్ట్రపతి ముర్ము సమావేశమవుతారు. అక్కడి వ్యాపార ఫోరమ్‌లలో ప్రసంగించడంతో పాటు ప్రవాస భారతీయులతోనూ భేటీ అవుతారు. పర్యటన చివరి అంకంలో భాగంగా జులై 23 నుంచి 25 వరకు రొమేనియాలో పర్యటిస్తారు. ఈ పర్యటనతో ఆయా దేశాలతో భారత సంబంధాలకు కొత్త ఊపు వస్తుందని విదేశాంగ శాఖ ఆశాభావం వ్యక్తం చేసింది. పెట్టుబడి అవకాశాలను పరిశీలించేందుకు రాష్ట్రపతి వెంట ఉన్నతస్థాయి వ్యాపార ప్రతినిధి బృందం కూడా ఈ పర్యటనలో పాల్గొంటోంది.



ఢిల్లీలో అఖిలపక్ష భేటీలో రగడ..

# విపక్షాల వాకౌట్...

- నేడు నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు
- నేడు అఖిలపక్ష భేటీలో గందరగోళం
- టీఎంసీ రెబల్ ఎంపీలను ఆహ్వానించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన విపక్షాలు
- నిరసనగా సమావేశం నుంచి కొద్దిసేపు వాకౌట్ చేసిన విపక్ష నేతలు
- రెబల్ ఎంపీలకు ఇంకా స్పీకర్ ఆమోదం లేదని విపక్షాల వాదన
- గుర్తింపు కోరిన పార్టీలను పిలిచామని స్పష్టం చేసిన కేంద్ర ప్రభుత్వం

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు కొన్ని గంటల ముందు కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో గందరగోళం చెలరేగింది. తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) రెబల్ ఎంపీలకు ఆహ్వానం పలకడాన్ని నిరసిస్తూ విపక్ష పార్టీల నేతలు సమావేశం నుంచి వాకౌట్ చేశారు. అయితే, ఇది కేవలం సాంకేతిక నిరసన మాత్రమేనని తెలిపి, కొద్ది నిమిషాలకే తిరిగి సమావేశంలో పాల్గొన్నారు.సోమవారం నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాల అజెండాను చర్చించేందుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశం మొదలైన వెంటనే కాంగ్రెస్, టీఎంసీ, సమాజ్‌వాదీ పార్టీ, డీఎంకే, ఆప్, శివసేన (యూబీటీ) సహా పలు విపక్ష పార్టీల నేతలు నిరసనగా బయటకు వెళ్లిపోయారు. ...మిగతా 2లో...

## భారత్ కచ్చితంగా ఫిఫా వరల్డ్ కప్‌లో ఆడుతుంది.. ఆ జట్టులో తెలంగాణ స్టార్లు ఉంటారు

- ఫిఫా వరల్డ్ కప్‌పై సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు
- భవిష్యత్తులో భారత్ వరల్డ్ కప్ ఆడుతుందని ధీమా
- ఆ జట్టులో తెలంగాణ ఆటగాళ్లు ఉంటారని జోస్యం
- గతంలో మెస్సీని హైదరాబాద్ తీసుకొచ్చిన విషయాన్ని గుర్తుచేసుకున్న వైనం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారత ఫుట్‌బాల్ భవిష్యత్తుపై తనకున్న దార్శనికతను పంచుకున్నారు. భవిష్యత్తులో టీమిండియా ఫిఫా వరల్డ్ కప్ ఫైనల్స్‌లో ఆడటమే కాకుండా, ఆ టోర్నీకి ఆతిథ్యం కూడా ఇస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం అర్జెంటీనా, స్పెయిన్ మధ్య ఫిఫా వరల్డ్ కప్ ఫైనల్ జరగనున్న నేపథ్యంలో ఆయన సోషల్ మీడియా వేదికగా ఈ వ్యాఖ్యలు చేశారు.తాను ఫుట్‌బాల్‌ను ఎంతగానో ఇష్టపడతానని పేర్కొన్న ఆయన, భవిష్యత్తులో వరల్డ్ కప్ ఆడే భారత జట్టులో తెలంగాణ నుంచి పలువురు స్టార్లు ఉంటారని జోస్యం చెప్పారు. "ఈ మాట గుర్తుపెట్టుకోండి.. భవిష్యత్ సాకర్ స్టార్లు చాలామంది తెలంగాణ నుంచే వస్తారు" అని ఆయన అన్నారు. ఫిఫా వరల్డ్ కప్‌కు తన మద్దతు వెనుక లోతైన ఉద్దేశం, దార్శనికత ఉన్నాయని వివరించారు.గతంలో ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీని హైదరాబాద్‌కు తీసుకొచ్చి, తెలంగాణ పిల్లలతో కలిసి మైదానంలో పాలుపంచుకునేలా చేసిన రోజును తాను ఎంతో ఇష్టపడతానని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. చివరగా, ఫుట్‌బాల్ అభిమానులందరూ ఫైనల్ మ్యాచ్‌ను ఆస్వాదించాలని ఆయన ఆకాంక్షించారు.

# గాంధీభవన్‌కు రావొద్దు..

## నేతలకు సీఎం రేవంత్ కఠిన ఆదేశాలు..!

- ఎస్ఐఆర్‌పై రేవంత్ కఠిన ఆదేశాలు
- ఆగస్టు 3 వరకు క్షేత్రస్థాయిలోనే ఉండాలని నేతలకు సూచన
- గాంధీభవన్‌కు రావొద్దన్న సీఎం
- నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరిక
- ఉత్తమ 100 బీఎల్‌ఏలకు రాహుల్‌తో కలిపిస్తామని హామీ



ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి పార్టీ నాయకత్వాన్ని అప్రమత్తం చేశారు. ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా ప్రతి నాయకుడు క్షేత్రస్థాయిలో ఉండి ప్రక్రియను పర్యవేక్షించాలని ఆదేశించారు.ఎస్ఐఆర్‌పై నేడు నిర్వహించిన వర్చువల్ సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, ఎస్ఐఆర్ సమన్వయకర్తలు పాల్గొన్నారు. మిగతా 2లో...



## రామమందిరం విరాళాల కేసు..

### మోదీకి రాహుల్, ఖర్గే లేఖ

- స్వతంత్ర దర్యాప్తునకు డిమాండ్
- ట్రస్ట్ లెక్కలు బహిర్గతం చేయాలన్న కాంగ్రెస్
- భక్తుల్లో మోసపోయామన్న భావన కలుగుతోందని వెల్లడి
- ప్రధాని మౌనం సరికాదన్న కాంగ్రెస్ అగ్రనేతలు
- నియామకాలు కేంద్రం ఆధ్వర్యంలోనే జరిగాయని వ్యాఖ్య

అయోధ్య రామమందిరం విరాళాల దుర్వినియోగం ఆరోపణలు రాజకీయంగా మరోసారి దుమారం రేపుతున్నాయి. మిగతా 2లో...



## తెలంగాణ బీజేపీలో కీలక పరిణామం..

### కలిసిపోయిన ఈటల, బండి

- బండి సంజయ్, ఈటల రాజేందర్ మధ్య సయోధ్య
- కలిసి పనిచేయాలని ఇరు నేతల నిర్ణయం
- అధిష్టానం ఆదేశాలతో రంగంలోకి దిగిన అభయ్ పాటిల్
- వ్యక్తిగత విభేదాలు లేవని స్పష్టం చేసిన నేతలు
- రానున్న ఎన్నికలే లక్ష్యంగా ఐక్యంగా ముందుకెళ్లాలని తీర్మానం

తెలంగాణ భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ మధ్య కొంతకాలంగా కొనసాగుతున్న విభేదాలకు తెరపడింది. రాబోయే ఎన్నికలే లక్ష్యంగా ఇరువురు నేతలు కలిసికట్టుగా పనిచేయాలని నిర్ణయించుకున్నారు. ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె. లక్ష్మణ్ నివాసంలో శనివారం జరిగిన ఈ సయోధ్య భేటీకి రాష్ట్ర బీజేపీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ అభయ్ పాటిల్ మధ్యవర్తిత్వం వహించారు. మిగతా 2లో...



## ఏపీలో మళ్లీ కరోనా కలకలం..

### నెల్లూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో కొత్త కేసులు

- క్యాన్సర్ చికిత్స పొందుతున్న బాలుడికి, డయాలసిస్ చేయించుకుంటున్న బాలికకు పాజిటివ్
- వారి కుటుంబ సభ్యులకు నిర్వహించిన పరీక్షల్లో నెగటివ్
- ఆందోళన వద్దని చెబుతున్న ఆరోగ్య శాఖ అధికారులు

ఆంధ్రప్రదేశ్‌లో కరోనా వైరస్ కేసులు మళ్లీ స్వల్పంగా పెరుగుతున్నాయి. తాజాగా నెల్లూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో రెండు కొత్త కేసులు వెలుగులోకి రావడం కొంత ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఇద్దరు చిన్నారులకు కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది.వివరాల్లోకి వెళ్తే, నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం నిడిగుంటపాలెంకు చెందిన మూడేళ్ల బాలుడు క్యాన్సర్ చికిత్స నిమిత్తం పుదుచ్చేరిలో ఉండగా, అతనికి కరోనా సోకినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

## టీడీపీ నేత రామకృష్ణారావు గౌడ్ మాతృమూర్తికి జనసేన (ఏఎంసీ) డైరెక్టర్ 'జట్లా సత్యనారాయణ' నివాళి

### బంధంచర్లలో పరామర్శించిన జనసేన బృందం..

### మృతురాలి కుటుంబానికి ధైర్యం చెప్పిన జనసేన నాయకులు జట్లా సత్యనారాయణ

**టీ. నర్సాపురం:జులై 19నీలగిరి వార్త**

ఏలూరు జిల్లా టీ. నర్సాపురం తెలుగుదేశం పార్టీ మండల ప్రెసిడెంట్ నాయుడు రామకృష్ణారావు గౌడ్ మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పోలవరం నియోజకవర్గ మార్కెటింగ్ కమిటీ (ఏ ఎంసీ) డైరెక్టర్ జట్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో టీ.నర్సాపురం మండల జనసేన నాయకులు బంధంచర్లలోని రామకృష్ణారావు స్వగృహాన్ని సందర్శించారు.అక్కడ మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి జట్లా సత్యనారాయణ ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం రామకృష్ణారావు గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తమ గాఢ సానుభూతిని తెలియజేస్తూ ధైర్యం చెప్పారు. ఈ కష్ట సమయంలో భగవంతుడు ఆ కుటుంబానికి గుండె నిబ్బరాన్ని ఇవ్వాలని, మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ప్రార్థించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో (ఏఎంసీ) డైరెక్టర్ జట్లా సత్యనారాయణ తో పాటు టీ. నర్సాపురం మండల జనసేన నాయకులు సిహెచ్. నవీన్, కాలనీడి నారాయణ, దాసరి పుల్లారావు, తోట రామకృష్ణ, పింగుల మధు మరియు పలువురు మండల నాయకులు, జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బాపట్ల డీఏంపల్లిలో కాటన్ సెర్చ్

**బాపట్ల : జూలై 19నీలగిరి వార్త**

బాపట్ల పట్టణ సీఐ రాంబాబు ఆధ్వర్యంలో డి.ఎస్.పి.చంద్రమౌళి నేతృత్వంలో బాపట్ల పట్టణం డిఎంపల్లిలో సుమారు వందమంది పోలీసులతో తెల్లవారుజామున కాటన్ సెర్చ్ నిర్వహించారు.అనేక వాహనాలకు సరైన పత్రాలు లేకపోవడంతో స్వాధీనం చేసుకున్నారు నేరాలను నియంత్రించడానికి కాటన్ సెర్చ్ ఎంతో ఉపయోగంగా ఉంటుందని,ప్రజలందరూ వివాదాలకు దూరంగా ఉంటూ ప్రశాంతమైన జీవితాన్ని గడపడంతో పాటు కుటుంబ సభ్యులకు దగ్గరగా ఉంటూ కష్టపడి సంపాదిస్తూ జీవితాన్ని ఆస్వాదించాలి తప్ప నేరాలకు పాల్పడుతూ సాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ సీఐ రాంబాబు స్థానికులను హెచ్చరించారు.



## బురద నీరా... త్రాగునీరా?

### ప్రజల ఆరోగ్యంతో చెలగాటం

### తాత్కాలిక మరమ్మతులు వద్దు...శాశ్వత పరిష్కారం కావాలి

**బాపట్ల : జూలై 19 నీలగిరి వార్త**

బాపట్ల పట్టణంలో త్రాగునీటి సమస్య రోజురోజుకు తీవ్రమవుతోంది.పలు ఏరియాలలో కుళాయిల నుంచి వస్తున్న నీరు బురద నీరులా, మురికి నీరులా వస్తోంది."ఇది త్రాగునీరా? బురద నీరా?" అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి కలుషిత నీటిని తాగితే టైఫా యిడ్, డయేరియా,కడుపునొప్పి లాంటి జబ్బులు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పట్టణంలో నిత్యం త్రాగునీటి పైపులైన్లలో లీకులు ఏర్పడుతున్నాయి. మురికి కాలువల నీరు, బురద నీరు పైపుల్లో కలిసి నేరుగా ఇళ్లకు సరఫరా అవుతోంది.అధికారులు ప్రతి సారి తాత్కాలిక మరమ్మతులు చేసి చేతులు దులుపుకుంటున్నారని, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పైపులైన్లకు తాత్కాలిక మరమ్మత్తులు కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని,ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని సరఫరా చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## తెలంగాణ బీజేపీలో కీలక పరిణామం.. కలిసిపోయిన ఈటల, బండి

మొదటిపేజీ తరువాయి

పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ఐక్యంగా కృషి చేయాలని అధిష్టానం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని అభయ్ పాటిల్ ఇరువురు నేతలకు వివరించినట్లు సమాచారం. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. పార్టీ ప్రయోజనాల దృష్ట్యా చిన్న చిన్న భేదాభిప్రాయాలను పక్కనపెట్టడానికి తాను సిద్ధంగా ఉన్నానని, తనకు ఎవరిపైనా వ్యక్తిగత ద్వేషం లేదని స్పష్టం చేశారు. బండి సంజయ్ కూడా అదే రీతిలో స్పందిస్తూ.. తనకు ఎవరిపైనా కోపం లేదని, పార్టీ క్రమశిక్షణకు తాను పూర్తిగా కట్టుబడి ఉంటానని తెలిపారు. తన వైపు నుంచి ఏవైనా పొరపాట్లు ఉంటే సరిదిద్దుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.సమావేశం అనంతరం ఇరువురు నేతలు ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని ఫొటోలకు పోజులిచ్చారు. దీంతో వారి మధ్య సయోధ్య కుదిరినట్లు స్పష్టమైంది. గత కొంతకాలంగా వేర్వేరు బీసీ సామాజిక వర్గాలకు చెందిన ఈ ఇద్దరు అగ్ర నేతల మధ్య నెలకొన్న అంతర్గత విభేదాలు పార్టీపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని ప్రచారం జరిగింది. తాజా పరిణామంతో ఆ వార్తలకు తెరపడినట్లయింది. అయితే, వారి మధ్య ఎటువంటి విభేదాలు లేవని, జమిలి ఎన్నికలు, మహిళా రిజర్వేషన్లు వంటి కీలక అంశాలపై మాత్రమే చర్చించామని ఈ సందర్భంగా ఎంపీ లక్ష్మణ్ వివరించారు.

## ఏపీలో మళ్లీ కరోనా కలకలం..

### నెల్లూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో కొత్త కేసులు

మొదటిపేజీ తరువాయి

కాగా, బాలుడి కుటుంబ సభ్యులకు, సమీప బంధువులకు నిర్వహించిన పరీక్షల్లో నెగటివ్ అని తేలింది.మరోవైపు, ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మండలం రోలపాడుకు చెందిన 13 ఏళ్ల బాలిక కిడ్నీ సంబంధిత సమస్యలతో విజయవాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్)లో డయాలసిస్ చేయించుకుంటోంది. జ్వరం, ఇతర లక్షణాలు కనిపించడంతో వైద్యులు పరీక్షలు నిర్వహించగా, ఆమెకు కోవిడ్ పాజిటివ్‌గా తేలింది. దీంతో బాలికను వెంటనే ఐసోలేషన్ వార్డుకు తరలించారు. ఆమె కుటుంబ సభ్యులకు నిర్వహించిన పరీక్షల్లో కూడా నెగటివ్ అని నిర్ధారణ అయ్యింది.రాష్ట్రవ్యాప్తంగా జూన్ 26 నుంచి జులై 16 మధ్య కాలంలో మొత్తం 12 కోవిడ్ కేసులు, నాలుగు మరణాలు నమోదయ్యాయి. కడప జిల్లాలో అత్యధికంగా 8 కేసులు నమోదు కాగా, గుంటూరులో రెండు, విశాఖపట్నం, కాకినాడ జిల్లాల్లో ఒక్కొక్కటి చొప్పున కేసులు వెలుగు చూశాయి. మరణించిన వారంతా రక్తపోటు, మధుమేహం, కిడ్నీ వ్యాధుల వంటి ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నవారేనని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతానికి కేసుల వ్యాప్తి తీవ్రంగా లేనందున ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అయితే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య శాఖ సూచించింది.

## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: వేజండ్ల శ్రీనివాసరావు

### రోటరీ క్లబ్ అఫ్ బాపట్ల ఆధ్వర్యంలో జామ మొక్కలు పంపిణీ

**బాపట్ల : జూలై 19 నీలగిరి వార్త**

ఒక్క మొక్కను నేడు నాటితే రేపటి తరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించినట్లేనని రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షుడు వేజండ్ల శ్రీనివాసరావు అన్నారు.ఆదివారం పట్టణంలోని మొదటి వార్డు రామకృష్ణపురం లో 3150 రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఉదయ్ పిలాని పిలుపు మేరకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 100 జామ మొక్కలను నాటి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.చెట్ల వల్ల స్వచ్ఛమైన ఆక్సిజన్ లభించడంతో పాటు గాలి కాలుష్యం తగ్గుతుందని, పర్యావరణం పచ్చదనంతో కళకళలాడుతుందని తెలిపారు.పక్షులు, జంతువులకు ఆశ్రయం లభించడమే కాకుండా వర్షపాతం మెరుగుపడేందుకు, భూమి ఉష్ణోగ్రత తగ్గేందుకు చెట్లు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు.భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన ప్రకృతిని అందించాలంటే ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క మొక్కనైనా నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు."ఒక్క మొక్క నాటండి.....ప్రకృతిని కాపాడండి" అనే సందేశంతో ప్రజల్లో పర్యావరణ చైతన్యం పెంపొందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు సెక్రెటరీ షేక్ ఖాసిం వలి, కోశాధికారి కోళ్లపూడి బాలాజీ, కొత్త ఆంజనేయ వరప్రసాద్, కోళ్లపూడి ఉపేంద్ర గుప్త,కొల్లా శ్రీనివాసరావు,ఎం సుధీర్ కుమార్,నల్లమల్లి శ్రీనివాసరావు,టి.మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.




## వైయస్ రాజశేఖర్ రెడ్డి నూతన విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన...

**బాపట్ల : జూలై 19 నీలగిరి వార్త**

బాపట్ల నియోజకవర్గం, పిట్టలవానిపాలెం మండల కేంద్రంలోని రెడ్లపాలెం గ్రామం నందు ఆదివారం డా: వైయస్ రాజశేఖర్ రెడ్డి నూతన విగ్రహా ఏర్పాటు చేయుటకు శంకుస్థాపన కార్యక్రమం వైయస్ఆర్ అభిమానులు,జగనన్న అభిమానులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరూ కలసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గోవతోటి విజయ్,దోమ తిరుమలరెడ్డి,దేగల రవి రెడ్డి,కప్పల నాగిరెడ్డి,పిట్టు వెంకటరెడ్డి ముచ్చు సుబ్బారెడ్డి,అక్కల కేశవరెడ్డి,దేగల వెంకటేశ్వర రెడ్డి,పులుగు సుబ్బారెడ్డి,పులుగు గోవింద్ రెడ్డి,కావూరి సుబ్బారెడ్డి గ్రామంలోని పెద్దలు మరియు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఢిల్లీలో అఖిలపక్ష భేటీలో రగడ..

## విపక్షాల వాకౌట్...

మొదటిపేజీ తరువాయి

టీఎంసీ నుంచి తిరుగుబాటు చేసిన సుమారు 20 మంది ఎంపీలు నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎన్‌సీపీఐ)లో చేరారు. అయితే, ఈ విలీనానికి లోక్‌సభ స్పీకర్ నుంచి అధికారికంగా ఎలాంటి ఆమోదం లభించలేదని, పార్లమెంట్ రికార్డుల్లో వారు ఇంకా టీఎంసీ ఎంపీలుగానే ఉన్నారని విపక్షాలు వాదించాయి. పార్లమెంట్ వెబ్‌సైట్‌లో ఎన్‌సీపీఐ అనే పార్టీయే లేనప్పుడు వారిని ఎలా ఆహ్వానిస్తారని టీఎంసీ ఎంపీ సౌగతా రాయ్ ప్రశ్నించారు. ఇది నిబంధనలను ఉల్లంఘించడమేనని విపక్షాలు ఆరోపించాయి.ఈ పరిణామంపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు స్పందిస్తూ.. స్పీకర్ వద్ద గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకున్న పార్టీలను ఆహ్వానించడం తమ బాధ్యత అని తెలిపారు. మరోవైపు, తమకు ఆహ్వానం అందడాన్ని ఎన్‌సీపీఐ నేత కకోలి ఘోష్ దస్తిదార్ స్వాగతించారు. ఈ ఘటనతో వర్షాకాల సమావేశాలు వాడివేడిగా సాగే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ సమావేశాల్లో నీట్ పరీక్షల లీకేజీలు, వ్యవసాయ సమస్యలు, రామాలయ విరాళాల అంశాలను లేవనెత్తాలని విపక్షాలు సిద్ధమవుతున్నాయి.

## గాంధీభవన్‌కు రావొద్దు.. నేతలకు సీఎం రేవంత్ కఠిన ఆదేశాలు..!

మొదటిపేజీ తరువాయి

ఎస్ఐఆర్ బాధ్యతలు అప్పగించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, పార్టీ ఇన్‌ఛార్జిలంతా తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పనిచేయాలని సీఎం ఆదేశించారు. జిల్లాల వారీగా మంత్రులు పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని, చివరి బాధ్యత వారిపైనే ఉంటుందని స్పష్టం చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమన్వయ బాధ్యతలను మరింత సమర్థంగా నిర్వహించాలని సూచించారు.ఎస్ఐఆర్ గడువును ఆగస్టు 3 వరకు పొడిగించడాన్ని అవకాశంగా మలుచుకోవాలని రేవంత్‌రెడ్డి అన్నారు. సోమవారం నుంచి 10 మంది ఇన్‌ఛార్జి మంత్రులు జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొంటూనే ఎంపీలు తమకు కేటాయించిన ప్రాంతాల్లో సమీక్షలు కొనసాగించాలని ఆదేశించారు. బాధ్యతలు నిర్వర్తించని ఎంపీలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఇప్పటివరకు రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 489 ఎస్ఐఆర్ సమావేశాలు నిర్వహించినట్లు సీఎం తెలిపారు. వెనుకబడిన నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కొంతమంది నాయకులు హైదరాబాద్‌కే పరిమితమై పని చేయడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.ఆగస్టు 3 వరకు గాంధీభవన్‌కు ఎవరూ రావొద్దని సీఎం స్పష్టం చేశారు. ఛైర్మన్ పదవులు, పార్టీ పోస్టుల కోసం గాంధీభవన్ చుట్టూ తిరిగేవారికి నియామకాలు ఉండవని తేల్చిచెప్పారు. జులై 30న మరోసారి సమగ్ర సమీక్ష నిర్వహించి అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నివేదికలు పరిశీలిస్తామని వెల్లడించారు.బూత్ లెవల్ అధికారుల (బీఎల్ఓ) నివేదికలపై మాత్రమే ఆధారపడొద్దని సీఎం సూచించారు. పార్టీ తరఫున పనిచేస్తున్న బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) నివేదికలను కూడా తప్పనిసరిగా పరిశీలించాలని ఆదేశించారు. పార్టీ బీఎల్ఏలతో నిరంతర సమన్వయం కొనసాగించాలని, క్షేత్రస్థాయిలో వారి సేవలను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు.రానున్న పది రోజులు నాయకు లంతా నియోజకవర్గాల్లోనే పర్యటించాలని రేవంత్‌రెడ్డి చెప్పారు. గాంధీభవన్ బృందం బీఎల్ఏ, బీఎల్ఓ నివేదికలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అత్యుత్తమంగా పనిచేసిన 100 మంది బీఎల్ఏలకు రాహుల్ గాంధీని కలిసే అవకాశం కల్పించడంతో పాటు ఆయనతో ఫొటో దిగే అవకాశం కూడా ఇస్తామని ప్రకటించారు.

## రామమందిరం విరాళాల కేసు.. మోదీకి రాహుల్, ఖర్గే లేఖ

మొదటిపేజీ తరువాయి

ఈ వ్యవహారంపై స్వతంత్ర దర్యాప్తు చేపట్టాలని కోరుతూ లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సంయుక్తంగా లేఖ రాశారు. భక్తులు సమర్పించిన నగదు, బంగారం, వెండి కానుకల వినియోగంపై పూర్తి వివరాలు ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు.రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్‌లో రూ.వేల కోట్ల విరాళాల వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు వచ్చాయని లేఖలో పేర్కొన్నారు. భక్తులు విశ్వాసంతో సమర్పించిన కానుకలపై ఇలాంటి ఆరోపణలు రావడం ఆందోళనకరమని అభిప్రాయపడ్డారు. ఈ ఘటన వల్ల లక్షలాది మంది భక్తులు మోసపోయిన భావనలో ఉన్నారని తెలిపారు.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ట్రస్ట్ ఏర్పాటును పార్లమెంట్‌లో ప్రధానమంత్రి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ట్రస్ట్ సభ్యుల నియామకాలు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోనే జరిగాయని పేర్కొన్నారు. ట్రస్ట్‌లోని పలువురు సభ్యులకు ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్‌తో సంబంధాలు ఉన్నాయని లేఖలో ఆరోపించారు. మాజీ ప్రధాన కార్యదర్శి కూడా ప్రధానమంత్రికి సన్నిహితుడేనని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి మౌనం సరికాదని కాంగ్రెస్ నేతలు అభిప్రాయపడ్డారు. ట్రస్ట్ ఆర్థిక వ్యవహారాలపై పూర్తిస్థాయి స్వతంత్ర విచారణకు వెంటనే ఆదేశాలు ఇవ్వాలని కోరారు. నగదు, బంగారం, వెండి సహా భక్తులు సమర్పించిన అన్ని కానుకల లెక్కలు ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. పదవులు, పలుకుబడి చూడకుండా తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు.విరాళాల లెక్కల్లో అక్రమాలు జరిగి సుమారు రూ.7 కోట్ల విలువైన నగదు, నగలు దారి మళ్లినట్లు సమాచారమొచ్చిన తర్వాత ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దీనిపై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ట్రస్ట్ ఖాతాల పరిశీలనతో పాటు నగదు లెక్కింపు కేంద్రాల పనితీరును కూడా ఆ బృందం పరిశీలిస్తోంది. ఈ కేసు పురోగతిపై నివేదిక సమర్పించాలని సుప్రీంకోర్టు కూడా కోరింది.ఇప్పటివరకు ఆలయ సిబ్బంది, బ్యాంకు ఉద్యోగులు, ట్రస్ట్‌కు అనుబంధంగా పనిచేసే వ్యక్తులు కలిపి ఎనిమిది మందిని పోలీసులు అరెస్టు చేశారు. నగదు లెక్కింపు సమయంలో భద్రతా లోపాలు, అనధికార ప్రవేశం జరిగినట్లు దర్యాప్తులో గుర్తించారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నగదు లెక్కింపు కేంద్రాల్లో బయోమెట్రిక్ నమోదు, తప్ప నిసరి తనిఖీలు, పోలీసు పర్యవేక్షణ వంటి అదనపు భద్రతా చర్యలు అమలు చేస్తున్నారు.



# దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద లయన్స్ క్లబ్ దేవరకొండ ఆధ్వర్యంలో వీల్స్ అండ్ మీల్స్

**2000 రూపాయలు చెల్లిస్తే ఆసుపత్రి వద్ద కిచిడి అల్పాహారం అందజేస్తాం**

**ఆసుపత్రి రోగులు అటెండర్స్ కు కిచిడి పంపిణీ**

**దేవరకొండ నీలగిరి వార్త**

లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆసుపత్రి రోగులు అటెండర్స్ ఆకలిని తీర్చడం కోసం వీల్స్ అండ్ మీల్స్ కార్యక్రమాన్ని గత కొన్ని సంవత్సరాలుగా చేపడుతున్నట్లు దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ గుద్దేటి జంగయ్య అన్నారు. దేవరకొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ ఫాస్ట్ జోన్ చైర్మన్ లయన్ వనం శ్రీనివాసులు కుమార్తె వనం మౌనిక జన్మదినాన్ని పురస్కరించుకొని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద 300 మందికి అల్పాహారం ( కిచిడి) ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ గుద్దేటి జంగయ్య మాట్లాడుతూ లయన్స్ సభ్యుల కుటుంబ సభ్యుల జన్మదినాలు వివాహ వార్షికోత్సవాల సందర్భంగా ఆసుపత్రి వద్ద కిచిడి ఏర్పాటు చేసి ఆసుపత్రి రోగులకు అటెండర్స్కు అందిస్తున్నామని తెలిపారు. మౌనికకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ కసిరెడ్డి రవీందర్ రెడ్డి ,ట్రెజరర్ చిలుకూరి కాశీనాథ్ ,ఫాస్ట్ ప్రెసిడెంట్ వనం శ్రీనివాసులు, సీనియర్ లయన్స్ చీదెళ్ల వెంకటేశ్వర్లు, డాక్టర్ పి జె సామ్సన్, కొండూరు ఆంజనేయులు, లకుమారపు మల్లయ్య అవిరినేని వెంకటేశ్వరరావు, జైపాల్ రెడ్డి ,పృథ్వీ అంజన్, తదితరులు పాల్గొన్నారు.




# నూతన ప్రెస్ క్లబ్ నియామకం

**నడిగూడెం నీలగిరి వార్త ప్రతినిధి:**

నడిగూడెం మండల నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా ఎస్ ఎన్.మూర్తి, ప్రధాన కార్యదర్శిగా కుంచం ఉపేందర్, ఉపాధ్యక్షులుగా తంగేళ్ల లింగయ్య, నోముల బుచ్చయ్య, కోశాధికారిగా మహమ్మద్ రఫీ, సహాయ కార్యదర్శులుగా ఏనుగుల వంశీ, నెమ్మది రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది..



# తెలంగాణ రాష్ట్ర దీప ధూప నైవేద్య రాష్ట్ర అధ్యక్షులుగా మద్దిమడుగు పీఠాధిపతి జయరాం గురు స్వామి

**దేవరకొండ నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర దీప ధూప నైవేద్య బంజారా బావోజిల అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దిమడుగు పీఠాధిపతి జయరాం గురుస్వామి ఆదేశానుసారం జిల్లాల వారీగా కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది.

ఉమ్మడి నల్గొండ జిల్లా బంజారా దీప ధూప నైవేద్య అర్చక సంఘం
నూతన జిల్లా కమిటీ ఎన్నిక
అధ్యక్షులు నేనావత్ కిషన్ బావోజీ
ఉపాధ్యక్షులు భూక్యా సేవా
కోశాధికారి మేగావత్ అయోధ్య రాముడు
ప్రధాన కార్యదర్శి సపవత్ రమేష్ సహాయ కార్యదర్శి రవి స్వామి
కార్యదర్శి భూక్యా బాలు
కార్యవర్గ సభ్యులు తుకారాం
గౌరవ అధ్యక్షులు
అంగోతు మత్రు బావోజీ బాబూలాల్ బావోజీ ధనవత్ సకృ బావోజీ
మునావత్ లచ్చిరాం బావోజీ
గుగులోత్ జైల్ సింగ్

అట్టి కమిటీలో మూడు జిల్లాల బంజారా అర్చక బావోజీలు, సాదు సంత్ లు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

అనంతరం అధ్యక్షులు కిషన్ బావోజీ ఉపాధ్యక్షులు సేవ వారికి సహకరించిన



బావజీలు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ బావజీల సమస్యలపై రాష్ట్ర దృష్టికి తీసుకెళ్లి వారికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# రామానుజమ్మ మృతి బాధాకరం

**సర్పంచ్ దున్నా శ్రీనివాస్**

**నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి:**

నడిగూడెం గ్రామానికి చెందిన ఎద్దు రామానుజమ్మ మృతి బాధాకరమని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మృతురాలు నివాసం వద్ద ఆమె పార్థీహ దేహం పై పూల మాలలేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో ఉప సర్పంచ్ ఏలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు దున్నా లింగయ్య, దున్నా మనీషా ప్రదీఫ్,పోలేబోయిన విజయ నాగరాజు, మామిడి రామకృష్ణ, కాసాని శైలజ సతీష్, గుండు మహేందర్ ప్రసాద్, కాసాని మాధవి గోపీనాథ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస, పందిరి వెంకటరెడ్డి, కాసాని వెంకన్న, గుండు శ్రీను, కాసాని శివకృష్ణ, గుండు గోపాలకృష్ణ, నక్కా పుల్లయ్య తదితరులు ఉన్నారు.



# మైనంపల్లిలో ఓటరు పత్రాల స్వీకరణ

**దేవరకొండ నీలగిరి వార్త**

గ్రామంలోని ప్రజల నుండి ఓటరు పత్రాలను సర్పంచ్ రాంసింగ్ నాయక్ సేకరించారు. ఓటరు జాబితా నమోదు, సవరణల ప్రక్రియలో భాగంగా ఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్థానిక ప్రజల నుండి దరఖాస్తులను, అవసరమైన పత్రాలను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటరు కార్డులలో తప్పులు ఉంటే సరిచేసుకోవడానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.?ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అంబేద్కర్, మాజీ ఉప సర్పంచ్ వెంకట్, వార్డు సభ్యులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మాజీ కౌన్సిలర్ ఈశ్వరమ్మ యాదవ్ ను మర్యాద పూర్వకంగా కలసిన హాకీమాబాద్ కాలనీ వాసులు

**ఎల్బీనగర్ నీలగిరి వార్త (జులై 19):**

యాదగిరిగుట్ట దేవాలయం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానము ధర్మకర్తగా ఎల్బీనగర్ నియోజకవర్గం మనసురాబాద్ డివిజన్ చింతలకుంటకు చెందిన మాజీ కౌన్సిలర్ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ నియమితులైన సందర్భంగా మనసురాబాద్ డివిజన్ హాకీమాబాద్ కాలనీ వాసులు ఆదివారం ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి,శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన హుస్సేన్ షరీఫ్, ముకారం, రైముల్, సాదిక్, జహంగీర్, ఇమ్రాన్ ఖాన్, కృష్ణవేణి గ్రూప్స్ ఆఫ్ స్కూల్ ఫౌండర్ అండ్ చైర్మన్ ముస్తఫా షరీఫ్ ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమె భగవంతుని ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మరియు మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.



# ఎం ఓ ఎం రద్దు చేయాలని కోరుతూ వాటర్ ప్లాంట్ కార్మికుల డిమాండ్

**దేవరకొండ నీలగిరి వార్త**

కార్మికుల పక్షాన ఎంవోఎం రద్దు చేసే అంతవరకు విశ్రమించేదే లేదని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు, కనీస వేతన సలహా మండలి మాజీ చైర్మన్ పులిమామిడి నారాయణ అన్నారు. హైదరాబాద్ మహానగర పాలక, మెట్రో వాటర్ సప్లై మరియు సర్వీస్ బోర్డ్ వాటర్ ప్లాంట్ లో పనిచేసే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివారం గోడకొండ్ల, కోదండపురం ,నసర్లపల్లి ప్లాంట్ కార్మికుల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికులతో చర్చించి పలు తీర్మానాలను ఏకగ్రీవం తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఏ ప్రభుత్వ డిపార్ట్మెంట్లో ఎంవోఎం అమలు కావడంలేదని కేవలం వాటర్ గ్రిడ్లో హైదరాబాద్ మెట్రో వాటర్ సర్వీస్ సప్లై బోర్డులో మాత్రమే కొనసాగిస్తున్నారని తెలిపారు 2023 ఆగస్టు లో ఎంవోఎం తీసివేయాలని మ్యాన్ పవర్ కు సంబంధించి కార్మికుల ఔట్సోర్సింగ్ విధానంలో టెండర్ ప్రత్యేకంగా వేయాలని ప్రభుత్వం ఆదేశించిన గత రెండు సంవత్సరాలుగా మాన్ పవర్ వర్కర్స్ కు కలిపి టెండర్స్ వేయడం జరుగుతుందని ఇది అత్యంత దారుణమని దురదృష్టకరమని ఆయన తెలిపారు. దీనికి వెంటనే స్వస్తి చెప్పి కార్మికుల విషయంలో అవుట్సోర్సింగ్ ఎం ఓ ఎం తో కార్మికులు అభద్రతాభావంతో భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికులందరినీ పోర్టల్ లో చేర్చిన మనీ అధికారులు వాట్సాప్ లో ప్రచారం చేస్తున్నారని పూర్తిగా బయటపెట్టాలని అధికారులను డిమాండ్ చేశారు.కార్మికుల విషయంలో అవుట్సోర్సింగ్ విషయంలో ఎంఓఎం విధానం ఉండవద్దని యూనియన్ పక్షాన కార్మికుల అందరి పక్షాన ముక్తకంఠంతో తీర్మానం చేయడం జరిగిందని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు అదే విధంగా ప్రభుత్వ పోర్టల్ లో సమస్యలకు సంబంధించి జీతాల పెంపు గాని అదే విధంగా కార్మికులకు రైన్ కోట్స్,మహిళలకు గొడుగులు గాని పీఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా కట్టించడం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. కార్మికులకు డైరెక్ట్ గా బోర్డు నుండి జీతాలు ఇప్పించాలని కోరుకుంటున్నామని తెలిపారు ప్రభుత్వాలు హామీల మీద హామీలు ఇస్తున్నారు తప్ప పట్టించుకోవడంలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ కార్పొరేషన్ ద్వారా






జీతాలు ఇస్తామని చెప్తుందని వెంటనే,కార్పొరేషన్ ద్వారా జీతాలు ఇవ్వాలని కార్పొరేషన్ ఏర్పాటు చేసి జీతాలు అందించాలని ఆయన కోరారు.కార్మికుల పక్షాన భవిష్యత్తులో కార్య చరణ జరగబోతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇటీవల మృతి చెందిన కార్మికునికి నివాళు లర్పించారు అనంతరం కార్మికులు పులిమామిడి నారాయణను శాలువల తో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బొడ్డు మధు, కోడెదుటి జంగయ్య,రాజీవ్, బి ఆర్ టి యు కార్మిక శాఖ మండల విభాగం అధ్యక్షుడు జిట్ట జగన్, రియాజ్ , జనరల్ సెక్రెటరీ కిరణ్ , ఎండి అలీ పాషా ,పరమేష్ ,ముగ్ధం జంగయ్య, గోపాల్ రెడ్డి, రహీం ,గోవర్ధన్, శివ ,కొండల్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రద్దీ నివారణకు జీవీఎంసీ 'ఆపరేషన్ లంగ్స్ 4.0'

**-జాతీయ రహదారి అనుకొని సర్వీస్ రోడ్లపై ఆక్రమణల తొలగింపు**

**నీలగిరి వార్త**

గ్రేటర్ విశాఖ నగర పాలక సంస్థ మధురవాడ జోన్ పరిధిలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గర్గ్ ఆదేశాల మేరకు వచ్చే వారం నుండి ఆపరేషన్ లంగ్స్ 4.0 ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా కొమ్మాది జంక్షన్ నుండి క్రికెట్ స్టేడియం వరకు జాతీయ రహదారి--16 ఇరువైపులా ఉన్న సర్వీస్ రోడ్లపై ఉన్న ఆక్రమణలను క్రమ ఆక్రమణలపై ప్రత్యేక చర్యలు చేపడతారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాహనాల రాకపోకలు సజావుగా సాగేందుకు ఈ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జీవీఎంసీ అధికారులు తెలిపారు.సంబంధిత వ్యాపారులు, బడ్డీ యజమానులు మరియు ప్రజలు స్వచ్ఛందంగా సహకరించి తమ ఆక్రమణలను ముందుగానే తొలగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో జీవీఎంసీ చట్టపరమైన నిబంధనల ప్రకారం ఆక్రమణల తొలగింపు చర్యలు చేపడతామని హెచ్చరించారు.నగరంలో ట్రాఫిక్ సమస్యను తగ్గించి ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన రవాణా వ్యవస్థ అందించేందుకు ప్రతి ఒక్కరూ జీవీఎంసీకి పూర్తి సహకారం అందించాలని కమిషనర్ కోరారు.



# 50 మందికి కంటి వైద్య పరీక్షలు.

**నీలగిరి వార్త**

కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, అటవీ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా అటవీ శాఖ అధికారి ఎన్. రామచంద్ర రావు కోరమండల్ అధినేత కె.జగన్నాధం సహకారంతో చొల్లంగి లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్ కంటి ఆసుపత్రి వైద్యులు స్థానిక ఉషోదయ స్కూల్లో రోగులకు పరీక్షలు చేశారు. ప్రజలందరూ పని ఒత్తిడిలో ఉన్నప్పటికి కంటి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సరియైన సమయంలో కంటి పరీక్షలు చేయించుకుని కళ్ళజోళ్ళు, మందులు వాడితే అందరి నేత్రాలు ఆరోగ్యంగా ఉంటాయని పలువురు సూచించారు. 350 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి 220 మందికి ఉచితంగా కళ్ళజోళ్ళు, మందులు పంపిణీ చేశారు.30 మందికి కంటి శస్త్ర చికిత్స నిర్వహించడానికి కిరణ్ కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజర్ ఎస్ఎస్ఆర్ వరప్రసాద్, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు మందాల గంగ సూర్యనారాయణ, కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ప్రతినిధులు వంశీకృష్ణ, వెంకటేశ్వర్లు, రవికుమార్, శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి వైద్యురాలు పూజారెడ్డి, చొల్లంగి ఈ డి సి చైర్మన్ వి. నాగసురేష్, ఉషోదయ స్కూల్ ప్రిన్సిపాల్ ఎమ్.డి. ఫిరోజిషా, ఫారెస్ట్ సిబ్బంది వీరభద్రరరావు, గోపీ, మహేష్, ధనుంజయరావు, ధనలక్ష్మి, విష్ణు పాల్గొన్నారు.

# ఎల్.ని.నో కమిటీ చైర్మన్ గా డాక్టర్.జిల్లెల. చిన్నా రెడ్డి కి హృదయపూర్వక శుభాకాంక్షలు

**గట్టు.మన్యం జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి, వనపర్తి**

**నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎల్.ని.నో కమిటీకి చైర్మన్ గా డాక్టర్.జిల్లెల.చిన్నారెడ్డి గారిని నియమిం చినందున హార్థిక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి గట్టు.మన్యం సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్ ని.నో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు. వర్షాభావ పరిస్థితులు, తాగునీరు, సాగునీరు, వ్యవసాయం, విద్యుత్ తదితర అంశాలపై నిరంతర సమీక్ష.రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై త్వవసర సమీక్షలు ప్రజలకు, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలకు కార్యాచరణ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విను ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ చైర్మన్గా తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.జిల్లెల.చిన్నారెడ్డి గారిని నియమించడం హర్షించదగ్గ విషయమని, భవిష్యత్తులో మరెన్నో కీలకమైన పదవులు చేపట్టి రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని గట్టు మన్యం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

# ఆంజనేయ నగర్ కాలనీ అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటాను -- బండి రమేష్..

కాలనీవాసులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పరిష్కారానికి నా వంతు కృషి చేస్తా..

హర్షం వ్యక్తం చేసిన కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు..

**నీలగిరి వార్త**

కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ని ఆంజనేయ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీ నివాసితులు శ్రీ హేమదుర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఇటీవల నిర్వహించిన బైలాస్ కమిటీ సమావేశంలో కాలనీ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై బండి రమేష్ అందించిన అమూల్యమైన సలహాలు, సూచనలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా తమకు మార్గదర్శకత్వం వహిస్తూ, కాలనీ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, "నేను కేవలం ప్రజాప్రతినిధిగా మాత్రమే కాకుండా, ఆంజనేయ నగర్ కాలనీ నివాసుడిగా కూడా మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను. కాలనీవాసులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పరిష్కారానికి నా వంతు కృషి చేస్తాను. కాలనీ అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశంలో మీతో కలిసి పనిచేస్తూ, మీకు నిరంతరం తోడుగా నిలుస్తాను" అని హామీ ఇచ్చారు.బండి రమేష్ హామీపై కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కాలనీ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సహకారం భవిష్యత్తులో కూడా కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కృష్ణంరాజు, గంట సుబ్బారావు, రామానుజన్ రెడ్డి, ధర్మారావు, ప్రతాప్, హనుమాన్, శ్రీనివాస్, శ్యామ్, చక్రధర్, సుబ్బు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు..




# భవన నిర్మాణ కార్మికులకు అండగా జనసేన పార్టీ ఎప్పుడూ ఉంటుంది..

కేంద్ర ప్రభుత్వ భీమా పథకం వలన మీ కుటుంబానికి రక్షణ లభిస్తుంది..

జాయినింగ్ కమిటీ సభ్యులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్..

**నీలగిరి వార్త**

కూకట్ పల్లి నియోజకవర్గం లోని ఏ.వి.బి పురంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పథకంలో భాగంగా భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు వారిచే నిర్వహించిన (లేబర్ కార్డ్, ఇష్రమ్ భీమా కార్డ్ ) నమోదు కార్యక్రమాన్నికి జనసేన పార్టీ జాయినింగ్ కమిటీ సభ్యులు, కూకట్ పల్లి నియోజకవర్గం కంటెస్ట్ ఎం.ఎల్.ఏ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఉంటారని, ఈ కేంద్ర ప్రభుత్వ భీమా పథకం వలన మీ కుటుంబానికి రక్షణ లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, రణదీప్,సింహాద్రి , ప్రసాద్, గోవింద్,శివశంకర్ ,దుర్యోధన,రాజు తదితరులు పాల్గొన్నారు..



# మార్షల్ ఆర్ట్స్ లో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ విజేతలకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఘన సత్కారం..

క్రీడలతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించడం లో మార్షల్ ఆర్ట్స్ కీలక పాత్ర పోషిస్తాయి.. కృష్ణా రావు

**నీలగిరి వార్త**

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలాజీ నగర్ డివిజన్ వివేక్ నగర్ కు చెందిన విద్యార్థులు గచ్చిబౌలిలో... జయంత్ రెడ్డి ఇంటర్నేషనల్ తైక్వాండో అకాడమీ, విజయ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పోటీలలో పాల్గొన్న మాస్టర్ రవితేజ శిష్యులు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ సృష్టించి కూకట్‌పల్లి ప్రాంతానికి గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన,ఆద్య, యువన్ వెంకట సాయి, యామీ లక్ష్మీ ప్రియ,పార్థు శివ వెంకట్ ఆర్, సాయి సాత్విక్, చెర్విష్,జ్ఞానవితను, ఘనంగా సత్కరించారు...కరాటే లో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించి విశేష ప్రతిభ కనబరచడం మనకు కూకట్ పల్లి కి గర్వకారణం అని తల్లితండ్రులు ప్రోత్సాహం కూడా పిల్లలకు ఉంటే అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారు అనడానికి నిదర్శనమని అన్నారు..క్రీడలతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవడంలో మార్షల్ ఆర్ట్స్ కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అకాడమీ నిర్వాహకులు, శిక్షకులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు



# ఆగస్టు10న కేంద్ర ప్రజా వ్యతిరేక విధానాలపై జైలు భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

## సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లేశం

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జల్లెల పెంటయ్య

**నీలగిరి వార్త**

కేంద్ర బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక,కర్షక,కూలీ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఆగస్టు 10న నిర్వహించనున్న జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లేశం,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో సీఐటీయూ,రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మండల సదస్సులో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను బలహీన పరుస్తూ, నాలుగు లేబర్ కోడ్‌ల ద్వారా కార్మికుల హక్కులను కాలరాస్తోం దన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో, వ్యవసాయానికి అవసరమైన మద్దతు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు,గ్యాస్,పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగి సామాన్య ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతోందని పేర్కొన్నారు.గ్రామీణ పేదలకు ఉపాధి హామీ పథకానికి తగిన నిధులు కేటాయించడం లేదని వీబీజీరామ్ గా పేరు మార్చి నిర్వీర్యం చేస్తుందని,కూలి రేట్లు పెంచడం వంటి డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం,నిరుద్యోగాన్ని పెంచే విధానాలు అమలు చేయడం, కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీల సమస్యలను నిర్లక్ష్యం చేయడం ప్రజా వ్యతిరేక పాలనకు నిదర్శనమని విమర్శించారు.ఈ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆగస్టు 10న జరిగే జైలు భరో కార్యక్రమంలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, యువజనులు, మహిళలు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగే సోములు, సహాయ కార్యదర్శి నకిరకంటి రాము, జిల్లా కమిటి సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం మండల కార్యదర్శి గన్నెబోయిన విజయభాస్కర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మేడి ముకుంద,గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల బిక్షం,గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బావండ్లపల్లి బాలరాజు,ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్స్ జిల్లా నాయకులు అప్పం సురేందర్, పల్లె సత్యనారాయణ, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వంగాల మారయ్య, నాయకులు ఆవనగంటి నగేష్,నాగటి లక్ష్మణ్, చెన్ను స్వామి,ఉంద్రాతి నర్సింహా, ఆవనగంటి రవి తదితరులు పాల్గొన్నారు.




# తాను సైనికుడు కాలేకపోయినా.. వందలాది మంది సైనికులను తయారు చేస్తున్న పోలీస్






## లాభాపేక్ష లేకుండా 'సైనికా' సంస్థ ద్వారా గ్రామీణ యువతకు ఉచిత శిక్షణ.. 'తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో చోటు.

**నీలగిరి వార్త**

దేశ సరిహద్దుల్లో తుపాకీ పట్టి శత్రువులతో పోరాడాలన్నది ఆ యువకుడి కల. కానీ కొన్ని కారణాల వల్ల ఆ అవకాశం దక్కలేదు. తన కల నెరవేరలేదని అతను అక్కడితో ఆగిపోలేదు.. తాను సైనికుడు కాలేకపోయినా, దేశ సేవ చేయాలన్న పట్టుదల ఉన్న వందలాది మంది గ్రామీణ యువకులను సైనికులుగా తీర్చిదిద్దాలని సంకల్పించాడు. ఆ సంకల్పంతోనే లాభాపేక్ష లేకుండా ఉచితంగా శిక్షణ అందిస్తూ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నాడు యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ బండారి ప్రసాద్ ముదిరాజ్.ఆయన స్ఫూర్తి దాయక ప్రయాణం, 'సైనికా' సంస్థ సాధించిన విజయాల విశేషాలు..

**సైనికుడు కాలేక.. పోలీస్ శాఖలోకి ప్రవేశం**

యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలం మంతపురి గ్రామానికి చెందిన బండారి రాములమ్మ, పెద్ద నర్సయ్య దంపతులకు 1988 జూన్ 6న ప్రసాద్ ముదిరాజ్ జన్మించారు. చిన్నప్పటి నుంచే సైన్యంలో చేరి దేశ సేవ చేయాలనే బలమైన కోరిక ఆయనలో ఉండేది. ఆ కల నెరవేరకపోయినా నిరాశ చెందకుండా.. 2009 రిక్రూట్‌మెంట్‌లో తెలంగాణ పోలీసు శాఖలో ఉద్యోగం సాధించారు. అంచెలంచెలుగా ఎదుగుతూ తన సేవలను గ్రామీణ యువతకు చేరువ చేస్తూ వారికి మార్గదర్శిగా మారారు.

**వాట్సాప్ వేదికగా 'సైనికా' ప్రస్థానం**

గ్రామీణ ప్రాంతాల్లోని ఎంతోమంది యువకులకు ఆర్మీలో చేరాలనే ఆసక్తి ఉన్నప్పటికీ, సరైన మార్గదర్శకత్వం, సమాచారం లేక వెనుకబడిపోతున్నారు. దీన్ని గమనించిన ప్రసాద్, 2022లో సైనికా యూత్ మోటివేషన్ సొసైటీ' ని స్థాపించారు.

**డిజిటల్ శిక్షణ**

వాట్సాప్ గ్రూపుల ద్వారా ఆర్మీ నోటిఫికేషన్లు, శారీరక దారుఢ్య చిట్కాలు, రాత పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలను ఉచితంగా షేర్ చేయడం ప్రారంభించారు. సేవా కార్యక్రమాలు కేవలం సమాచారం ఇవ్వడమే కాకుండా ఉచితంగా మెడికల్ క్యాంపులు నిర్వహించడం, ఆర్థికంగా వెనుకబడిన వారికి స్టడీ మెటీరియల్స్ అందించడం చేస్తున్నారు. విస్తరణ ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లోని దాదాపు 50 జిల్లాలకు ఈ 'సైనికా' గ్రూపుల నెట్‌వర్క్ విస్తరించడం విశేషం. సాధించిన విజయాలు రికార్డులు ప్రసాద్ ముదిరాజ్ చేస్తున్న ఈ నిస్వార్థ సేవలకు అద్భుతమైన ఫలితాలు వస్తున్నాయి ఉద్యోగాల సాధన ఈ సంస్థ అందించిన ఉచిత శిక్షణ మరియు మార్గదర్శకత్వం ద్వారా ఇప్పటివరకు దాదాపు 250 మందికి పైగా యువకులు ఆర్మీలో ఉద్యోగాలు సాధించారు. ఇటీవల మరో 69 మంది సైన్యానికి ఎంపికయ్యారు. అలాగే మరికొందరు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖలోనూ ఉద్యోగాలు పొందారు.13,000 మందికి అండగా ప్రస్తుతం రెండు రాష్ట్రాలకు చెందిన సుమారు 13 వేల మంది అభ్యర్థులు ఈ సంస్థ ద్వారా ఉచిత శిక్షణ మరియు మార్గదర్శకత్వం పొందుతున్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా, తన సొంత ఖర్చులతో చేస్తున్న ఈ ఉచిత సేవలకు గాను ఈ సంస్థ తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో స్థానం సంపాదించుకుంది. అలాగే పలు జాతీయ అవార్డులను సైతం సొంతం చేసుకుంది.

**భవిష్యత్ లక్ష్యం - ప్రభుత్వానికి విజ్ఞప్తి**

సైనికా సంస్థను మరింత ముందుకు తీసుకెళ్లాలన్నదే ప్రసాద్ ముదిరాజ్ లక్ష్యం.



గ్రామీణ ప్రాంత యువతీ యువకులకు ఉచితంగా వసతి, భోజన సదుపాయాలతో కూడిన పూర్తి స్థాయి ఆర్మీ రెసిడెన్షియల్ ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలన్నది ఆయన ప్రధాన ఆశయం. తమ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయడానికి.. ప్రభుత్వం తరపున మైదానాలు లేదా అవసరమైన మౌలిక వసతులను కల్పించి సహకరించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఒక సాధారణ యువకుడిగా మొదలై, నేడు వందలాది మంది భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ప్రసాద్ ముదిరాజ్ ప్రయాణం నేటి యువతకు నిజంగా స్ఫూర్తిదాయకం.

# కొండాపూర్‌లో కన్నులపండువగా శ్రీ జగన్నాథ రథయాత్ర

**నీలగిరి వార్త**

ఈరోజు కొండాపూర్ రాఘవేంద్ర కాలనీలో శ్రీ జగన్నాథ రథయాత్ర అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగింది. బంజారాహిల్స్ ఇస్కాన్ టెంపుల్ మరియు హరే కృష్ణ సభ్యుల సంయుక్త ఆధ్వర్యంలో ఈ ఆధ్యాత్మిక వేడుకను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ యాదవ కురుమ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్ ప్రత్యేక పర్యవేక్షణలో జరిగిన ఈ పవిత్ర యాత్రలో శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని, జగన్నాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పవిత్ర యాత్రకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. హరినామ సంకీర్తనలు, భక్తుల జయజయధ్వానాల మధ్య జగన్నాథుడి రథం ముందుకు సాగింది. భక్తులంతా స్వామివారిని దర్శించుకుని, పూజలు నిర్వహించి తరించారు.



# వర్షాబావ పరిస్థితులతోనే ఇలా ఉంది

**- అధైర పడొద్దు రైతుకు ధైర్యం చెప్పిన అంబేద్కర్ ప్రజా సంఘం జిల్లా కార్యదర్శి బుడిగె జంగం వెంకటేష్**

**తాండూరు,జులై 19 :**

వర్షాభావ పరిస్థితులతోనే వేసిన పంటలు మొలుకల దశలోనే ఎండు ముఖం పట్టాయని అంబేద్కర్ ప్రజా సంఘం జిల్లా కార్యదర్శి బుడగ జంగం వెంకటేష్ రైతులకు భరోసా కల్పించాడు. రైతులు ఏ మాత్రం అధైర్య పడొద్దని ఇది కేవలం ఒక విపత్కర కాలం మాత్రమేనని గుర్తు చేశారు . వ్యవసాయంపై ఆధారపడిన రైతులు పంటలు పండించాలనే ఒక్క కళ అందరికీ ఉన్నప్పటికీ అనుకోని పరిస్థితులలో మాత్రమే ఇలా జరుగుతుందన్నారు. వర్షాలు పుస్కలంగా కురిస్తే ఇలాంటి బాధలు ఉండేవి కాదని చెప్పారు. వాతావరణ శాఖ హెచ్చరికలు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించడంతో రైతులు ఏమాత్రం నష్టపోరని గుర్తు చేశారు. భూమిని నమ్ముకున్న రైతులు పెట్టుబడి పెట్టాము కదా అంటూ ఏ మాత్రం అధైర్య పడకుండా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.



# తప్పు ఒప్పులు తెలియకుండా మాట్లాడడం సరైన పద్ధతి కాదు

**మా పొలంలో ఉన్న పైపులను ధ్వంసం చేసి మాపై దాడి చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**

**ముబారక్పూర్ గ్రామానికి చెందిన. అంతమొల్ల. దయాకర్ రెడ్డి**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట్ మండలం**

నవాబుపేట్ మండలంలోని ముబారక్పూర్ గ్రామంలో గత శుక్రవారం నాడు జరిగిన గొడవలో ఎవరికి నష్టం జరిగిందో చట్టపరంగా తెలుసుకొని న్యాయం చేస్తే బాగుంటుందని గ్రామానికి చెందిన అంతమొల్ల దయాకర్ రెడ్డి. వారి సోదరుడు ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మా పంట పొలం దగ్గరికి వచ్చి మా పై దాడి చేసి మా తమ్ముడిని కొట్టడం జరిగిందని అదేవిధంగా మా పొలం గట్టుమీద ఉన్న పైపులను విరగొట్టి ధ్వంసం చేశారని అదే కాకుండా కొందరు వ్యక్తులు మాపై కక్షతో మమ్మల్ని బజార్లోకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారని ఇలాంటి నీచమైన చర్యలు పాల్పడడం సరైన పద్ధతి కాదని అదేవిధంగా గ్రామంలోకి వచ్చి గ్రామంలో ఉన్న పెద్దలను గ్రామస్తులు తెలుసుకొని ఎవరిది అన్యాయం ఎవరిది న్యాయం తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని. పేర్కొన్నారు. మా తమ్ముడు పై భీమ్ రెడ్డి. మాణిక్ రెడ్డి. గోపాల్ రెడ్డి. కిష్ట రెడ్డి.కుటుంబం అంతా వచ్చి దాడి చేస్తే మా తమ్ముడు అయినటువంటి ప్రభాకర్ రెడ్డి రైట్ హ్యాండ్ బొక్క క్రాక్ రావడం జరిగిందని తెలిపారు మధ్యలోకి వెళ్లి ఇద్దరికీ సంజాయించడం తప్పు అని దయాకర్ రెడ్డి తెలిపారు. గ్రామంలో ఉన్న సమస్యను పోలీస్ స్టేషన్ వరకు తీసుకువెళ్లడంతో నవాపేట్ ఎస్సై వచ్చి సమస్యను తెలుసుకుంటే మాది ఎలాంటి తప్పు లేదని గ్రామస్తులు ఎస్సై కి తెలిపారు అదేవిధంగా నన్ను ఎలాంటి సంబంధం లేని నన్ను మధ్యలోకి లాగడం ఇంతవరకు న్యాయమన్నారు మా మధ్యన వేరే వ్యక్తులు వచ్చి పెత్తనం చేయడం ఏమిటని తెలిపారు. ఏదైనా ఉంటే చట్టపరంగా వెళ్లి మేము మేము మాట్లాడుకుంటామని మధ్యన వ్యక్తులు అంతా పని కట్టుకొని రావడంపై ఆయన ధ్వజమెత్తారు అదే కాకుండా గ్రామంలోని గొడవకు పార్టీలకు సంబంధం లేదని ఏదైనా ఉంటే నలుగురిలో మాట్లాడుకున్నారని లేదంటే పోలీస్స్టేషన్లో మాట్లాడుకుందామని తెలిపారు.





# ఘనంగా కాంగ్రెస్ యువనాయకుడు మిరియాల ప్రీతమ్ జన్మదిన వేడుకలు

**జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శేరిలింగంపల్లి జర్నలిస్టులు**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

చందానగర్ కు చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు, బిల్డరు వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ మిరియాల రాఘవరావు కుమారుడైన కాంగ్రెస్ యువ నాయకుడు మిరియాల ప్రీతమ్ జన్మదిన వేడుకలు ఆదివారం శేరిలింగంపల్లిలోని చందానగర్ లోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి ప్రాంతానికి చెందిన పలువురు జర్నలిస్టులు ప్రీతమ్ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సీనియర్ బి.కృష్ణ, అశోక్, బండి రామకృష్ణ గౌడ్, రవీందర్ రెడ్డి, కర్ర బాబు, శ్రీకాంత్, విజయ్, పాల్గొని, మిరియాల ప్రీతమ్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజలకు మరింత చేరువై సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ యువతకు ఆదర్శంగా నిలవాలని వారు అభిలషించారు. మిరియాల ప్రీతమ్ యువత సమస్యల పరిష్కారంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలలో ఎల్లప్పుడూ ముందుండి ప్రజల మన్ననలు పొందుతున్నారని వారు పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తూ ప్రజలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. జన్మదిన వేడుకలలో కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్నేహితులు పెద్ద ఎత్తున హాజరై మిరియాల ప్రీతమ్కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# నేడు తాండూరు సబ్-డివిజన్ లో విద్యుత్ సరఫరా బంద్

**తాండూరు, జూలై 19 :**

తాండూరు సబ్-డివిజన్ పరిధిలో సోమవారం విద్యుత్ సరఫరా బంద్ చేస్తున్నట్లు ఎ.డి.ఇ. (ఆపరేషన్) కె. శంకర్ తెలిపారు. 220/132 కేవీ తాండూరు సబ్స్టేషన్లో పీటీఆర్ (Power Transformer) వార్షిక నిర్వహణ (Annual Maintenance) పనులు చేపట్టనున్నందున సోమవారం ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఈ విద్యుత్ అంతరాయం పెద్దేముల్, యాలాల్, బషీరాబాద్ ,తాండూరు రూరల్ సెక్షన్ల పరిధిలోని గ్రామాలకు వర్తిస్తుందన్నారు. అందువల్ల సంబంధిత ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు ఈ తాత్కాలిక అసౌకర్యాన్ని సహృదయంతో అర్థం చేసుకొని, విద్యుత్ శాఖకు సహకరించవలసిందిగా కోరారు.



# ఘనంగా మిరియాల ప్రీతమ్ జన్మదిన వేడుకలు

**మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కు బ్యాగుల పంపిణీ**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతమ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ , ఎక్స్ పీసీసీ అధ్యక్షుడు, ఏఐసీసీ సభ్యుడు గిడుగు రుద్రరాజు హాజరై కార్యక్రమాన్ని మరింత ప్రత్యేకంగా నిలిపారు.సమాజ సేవకు ప్రాధాన్యతనిస్తూ మిరియాల ప్రీతమ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, గిడుగు రుద్రరాజు చేతుల మీదుగా విద్యార్థులకు బ్యాగులు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన సహాయం అందించడం ద్వారా మిరియాల ప్రీతమ్ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు విహెచ్ హనుమంతరావు కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ కాంగ్రెస్ పార్టీ శేర్లింగంపల్లి ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ఎంబీసీ చైర్మన్ జెర్రీపాటి జైపాల్, మాజీ తాజా కార్పొరేటర్ రఘునాథరెడ్డి , మెట్టు కుమార్ యాదవ్ రాగం నాగేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు మిరియాల ప్రీతమ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.







# మాజీ కౌన్సిలర్ ఈశ్వరమ్మ యాదవ్ ను మర్యాద పూర్వకంగా కలసిన హాకీమాబాద్ కాలనీ వాసులు

**ఎల్బీనగర్ నీలగిరి వార్త (జులై 19):**

యాదగిరిగుట్ట దేవాలయం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానము ధర్మకర్తగా ఎల్బీనగర్ నియోజకవర్గం మనసురాబాద్ డివిజన్ చింతలకుంటకు చెందిన మాజీ కౌన్సిలర్ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ నియమితులైన సందర్భంగా మనసురాబాద్ డివిజన్ హాకీమాబాద్ కాలనీ వాసులు ఆదివారం ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి,శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన హుస్సేన్ షరీఫ్, ముకారం, రైముల్, సాదిక్, జహంగీర్, ఇమ్రాన్ ఖాన్, కృష్ణవేణి గ్రూప్స్ ఆఫ్ స్కూల్ ఫౌండర్ అండ్ చైర్మన్ ముస్తఫా షరీఫ్ ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమె భగవంతుని ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మరియు మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.



# పంచారామ క్షేత్రం లో ఘనంగా కుమార షష్టి పూజలు..

**నీలగిరి వార్త**

పంచారామ క్షేత్రమైన సామర్లకోట శ్రీ కుమార రామ భీమేశ్వరాలయంలో ఆదివారం కుమార షష్ఠి పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి బల్ల నీలకంఠం, ధర్మకర్తల మండలి చైర్మన్ కంటే జగదీష్ మోహన్ ల ఆధ్వర్యంలో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఆలయ అర్చకులు, వేద పండితులచే ఆలయంలో గల కుమార స్వామివారికి పంచామృత అభిషేకము, నిరాజన మంత్రపుష్పములు పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ అధికారి నీలకంఠం మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ మంగళవారం ఆలయంలోని మహిషాసుర మర్దని అమ్మవారికి పాలాభిషేకం, నీ రాజన్న మంత్రపుష్పములు పూజలు, భక్తులకు ప్రత్యేక ప్రసాద వితరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ పూజలో ధర్మకర్తల మండలి సభ్యులు చీమలకొండ వీరభద్ర ప్రసాదరావు, తాతపూడి సత్య అరుణ్ వంశీ, గొల్తి సత్యనారాయణ, తాతపూడి పవన్ కుమార్, అలోక్ చంద్రజైన్, కంచర్ల సుష్మ మోహిని, కొండపల్లి సత్యవాణి, మందపల్లి భాను వెంకట పద్మ, బాడితిమాని లక్ష్మి, గోనిపాటి బుల్లమ్మ, భక్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.



# డాక్టర్ సత్యనారాయణ రాజును పరామర్శించిన. ఎమ్మెల్యే దాట్ల

**నీలగిరి వార్త**

ఐ. పోలవరం మండలం మురమళ్ళ గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ బి. సత్యనారాయణ రాజుని ఆదివారం ప్రభుత్వ విప్, ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు వారి నివాసంలో పరామర్శించారు.ఇటీవల అనారోగ్య కారణాలతో హైదరాబాద్లో శస్త్రచికిత్స చేయించుకుని స్వగ్రామానికి తిరిగి వచ్చిన సత్యనారాయణ రాజుని ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. త్వరగా పూర్తిస్థాయిలో కోలుకుని తిరిగి వైద్య సేవలను అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుత్తుల సాయి, ఏలూరు మూర్తి పాల్గొన్నారు.



# కార్యకర్తల సమిష్టి కృషితోనే 'ఆర్పీఐ' బలోపేతం

**జిల్లా అధ్యక్షుడు చీకురుమెల్లి శ్రీనివాస్ పిలుపు**

**నీలగిరి వార్త :**

భారత రిపబ్లికన్ పార్టీ సిద్ధాంతాలను ప్రతి గ్రామంలోని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లడం ద్వారా పార్టీ అభ్యున్నతికి కార్యకర్తలంతా క్రమశిక్షణ, ఐక్యతలతో సమిష్టిగా కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చీకురుమెల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. స్థానిక అంబేద్కర్ కన్వెన్షన్ హాలులో జిల్లా ఉపాధ్యక్షుడు కాశి సిద్ధార్థ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం పోరాడటమే లక్ష్యంగా పనిచేయాలని, సమాజంలో కీలకమైన యువతను, మహిళలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేస్తూ పార్టీని బలోపేతం చేయాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వీలుగా గ్రామ స్థాయి కమిటీల నియామకాలను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రణాళికలను సిద్ధం చేసినట్లు వెల్లడించిన ఆయన, అనంతరం పార్టీ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ప్రకటించారు. ఇందులో భాగంగా జిల్లా గౌరవ అధ్యక్షుడిగా బడుగు సత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ గా పంతగడ నరసింహమూర్తి, జాయింట్ సెక్రటరీగా కలకట వెంకట రమణలను ఏకగ్రీవంగా ఎన్నుకోగా, ఈ నూతన కమిటీలు పార్టీ అభ్యున్నతికి మరింత ఊతాన్ని ఇస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రముఖ నాయకులు కుంచె చినబాబు, మోకా సత్తిబాబు, యు.సాల్మన్ రాజుతో పాటు పెద్ద సంఖ్యలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

# శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇన్ ఛార్జ్ వాసిలి చంద్ర శేఖర్ ప్రసాద్ ముఖ్య అతిథి గా పాల్గొని తెలంగాణ రక్షణ సేన జెండా ను ఆవిష్కరించారు







నీలగిరి వార్త

తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన తెలంగాణ రక్షణ సేన జెండా పండుగ లో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ లోని పీజేఆర్ స్టేడియం వద్ద వాసిలి చంద్ర శేఖర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ను ఆదివారం రోజు తెలంగాణ రక్షణ సేన శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇన్ ఛార్జ్ వాసిలి చంద్ర శేఖర్ ప్రసాద్ ముఖ్య అతిథి గా పాల్గొని తెలంగాణ రక్షణ సేన జెండా ను ఆవిష్కరించారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలోనీ అన్ని డివిజన్ లలో జెండాలు ఎగురవేసి పార్టీ నీ ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. యువకులు, మహిళలు పార్టీ లో చేరడానికి మొగ్గ చూపుతున్నారని, త్వరలోనే మరిన్ని చేరికలుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు షేక్ అస్లాం, విష్ణు చారీ,మురుగేషన్ వేలు , దయానంద్ ముదిరాజ్, లక్ష్మి, మాదవి, సందీప్, ప్రవీణ్, శ్రీనివాస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో తీసుకోవాల్సిన చర్యలు



నీలగిరి వార్త

ఉదయాదిత్య భవన్లో నల్గొండ జిల్లా ఇన్చార్జ్ మంత్రి, రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, ఎస్టీ సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధుల బృందం సోమవారం 20 జూలై సమీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్ తెలిపారు. ఇందుకుగాను అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. మంత్రులు ,శాసనమండలి చైర్మన్ తో పాటు, ఉమ్మడి జిల్లా పార్లమెంట్ సభ్యులు ,శాసన మండలి సభ్యులు, శాసనసభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు, ఉమ్మడి జిల్లా అధికారులు హాజరవుతున్న ఈ సమావేశానికి అవసరమైన ఏర్పాట్ల విషయమై ఆదివారం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.సోమవారం మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో ఉదయాదిత్యభవన్ లో ఎల్ నినో ప్రభావంతో ఏర్పడిన వర్షా బావ పరిస్థితులు, భూగర్భ జలాలు, తాగునీటి నిర్వహణ వ్యవసాయం, ఉద్యాన,పశుసంవర్ధక, ఇరిగేషన్, విద్యుత్తు, వైద్య ఆరోగ్య తదితర అంశాలపై ప్రస్తుత పరిస్థితులతో పాటు, భవిష్యత్తు కార్యాచరణ పై సమీక్షించనున్నట్లు ఆయన తెలిపారు. అందువల్ల సంబంధిత శాఖల అధికారులందరూ వారి శాఖలకు సంబంధించి పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని, అంతేకాక గత సంవత్సర పరిస్థితులను బేరిజు వేస్తూ నివేదికతో పాటు, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తయారు చేయాలన్నారు. వీటితోపాటు ఎల్ నినో పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేలా సూచనలు, సలహాలు ఆ నివేదికలో పొందుపరచాలని చెప్పారు. నజిల్లాల వారిగా ఎల్ నినో ప్రభావిత పరిస్థితులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజా ప్రతినిధులకు వివరించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా అధికారులందరూ సోమవారం నిర్వహించే సమీక్ష సమావేశానికి అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. మంత్రులు, ప్రజా ప్రతినిధులు సమీక్షలో భాగంగా ఎల్ నినో పరిస్థితులను ఎదుర్కొనేలా జిల్లాస్థాయి కార్యచరణ ప్రణాళిక పై అధికారులకు దిశా, నిర్దేశం చేస్తారని తెలిపారు.ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం యదావిధిగా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించడం జరుగుతుందని, జిల్లా రెవెన్యూ అధికారి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి,తదితరులు మాట్లాడారు.

# ఉత్తర ఫల్గుణి నక్షత్రం సందర్భంగా అంబికా కాలనీలో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి ప్రత్యేక పూజలు ...

## 53 నెలలుగా ఉత్తర ఫల్గుణి నక్షత్రం రోజు ప్రత్యేక పూజలు చేయడం ఎంతో ఆనందంగా ఉంది.. లక్ష్మీనారాయణ గురుస్వామి



నీలగిరి వార్త

కూకట్ పల్లి నియోజకవర్గంలో బాలా నగర్ అంబికా కాలనీలో గల లక్ష్మీ నారాయణ గురుస్వామి వారి పూజా మందిరంలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి వారి మాస జన్మనక్షత్రమైన ఉత్తర ఫల్గుణి సందర్భంగా అత్యంత వైభవంగా ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. గత 53 నెలలుగా ఎలాంటి విరామం లేకుండా ప్రతి నెలా ఈ మహత్తర సేవా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి సంప్రదాయబద్ధంగా అష్టాదశ అభిషేకాలు, పడి పూజ, అయ్యప్ప భజనలు, హారతులు, మంత్రోచ్చారణలు అత్యంత భక్తిపూర్వకంగా నిర్వహించారు. స్వామివారి సన్నిధిలో మారుమోగిన భజనలు, "స్వామియే శరణం అయ్యప్ప" నామస్మరణతో పూజా మందిరం అంతా ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ తమ కుటుంబ సభ్యుల శ్రేయస్సు, ఆరోగ్యం, ఐశ్వర్యం, సుఖశాంతుల కోసం ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు పాల్గొని సేవా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అభిషేకాలు, పడి పూజ అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణలో భక్తులందరూ పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. సేవా భావంతో భక్తులు స్వచ్ఛందంగా సహకరిస్తూ కార్యక్రమం విజయవంతం కావడానికి తమ వంతు సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ గురుస్వామి మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి అనుగ్రహంతో గత 53 నెలలుగా ఎలాంటి ఆటంకం లేకుండా ప్రతి నెలా ఉత్తర ఫల్గుణి నక్షత్రం సందర్భంగా ఈ ప్రత్యేక పూజలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. భక్తుల సహకారం, స్వామివారి కృప వల్లే ఈ సేవా కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతోందని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా మరింత మంది భక్తులు ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ ఆధ్యాత్మిక వేడుక భక్తుల్లో భక్తి భావాన్ని మరింత పెంపొందించడంతో పాటు, పరస్పర సేవాభావం, ఐక్యత, సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతీకగా నిలిచింది. ప్రతి నెలా నిర్వహిస్తున్న ఈ పూజలు బాలానగర్ పరిసర ప్రాంతాల్లోని అయ్యప్ప భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా మారి విశేష ఆదరణ పొందుతున్నాయి.

# భగత్ సింగ్ మోమెరిల్ అవార్డ్స్ అందించిన మోడల్ రీతూ శివపురి..

## ముఖ్య అతిథి, సయ్యద్ తాజుద్దీన్ , (టిసిఈయంఏ) అధ్యక్షులు..

## బెస్ట్ సర్వీస్ మెమోరియల్ అవార్డ్ ను అందుకున్న సూర్య ఉదయం తెలుగు దినపత్రిక తెలంగాణ ఎడిటర్ బాషా, కూకట్ పల్లి విలేకరి క్రాంతి..

నీలగిరి వార్త

ట్విన్ సిటీస్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో అల్ ఇండియా ఫ్రీడమ్ ఫైటర్స్ శ్రద్ధాంజలి కార్యక్రమాన్ని లక్డికాపూల్ లోని వుడ్ బ్రిడ్జి గ్రాండ్ హోటల్ లో ఘనంగా నిర్వహించారు. ఫెమ్సిటీ హాస్పిటల్, క్రైమ్ టుడే న్యూస్, నైస్ డెవలపర్స్ సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రముఖ బాలీవుడ్, టాలీవుడ్ నటి మోడల్ రీతూ శివపురి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసారు. అనంతరం సమాజంలో ఉత్తమ సేవలను అందించిన జర్నలిస్టులకు, సమాజసేవలను చేస్తున్న వారికీ, బాంబ్ బ్లాస్ట్ లో గాయపడిన వారికీ షహీద్ ఈ అజాం భగత్ సింగ్ బెస్ట్ సర్వీస్ అవార్డ్స్ లను అందించారు. ఈ సందర్బంగా సూర్య ఉదయం తెలుగు దినపత్రిక తెలంగాణ ఎడిటర్ బాషా, కూకట్ పల్లి విలేకరి క్రాంతి కుమార్ లకు బెస్ట్ సర్వీస్ మెమోరియల్ అవార్డు ను ముఖ్య అతిధి, సయ్యద్ తాజుద్దీన్ , (టిసిఈయంఏ) అధ్యక్షుల చేతుల మీదుగా అందజేశారు..






# ఎల్.ని.నో కమిటీ చైర్మన్ గా డాక్టర్.జిల్లెల. చిన్నా రెడ్డి కి హృదయపూర్వక శుభాకాంక్షలు

## గట్టు.మన్యం జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి, వనపర్తి

నీలగిరి వార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎల్.ని.నో కమిటీకి ఛైర్మన్ గా డాక్టర్.జిల్లెల.చిన్నారెడ్డి గారిని నియమించినందున హార్థిక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి గట్టు.మన్యం సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్ ని.నో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు. వర్షాభావ పరిస్థితులు, తాగునీరు, సాగునీరు, వ్యవసాయం, విద్యుత్ తదితర అంశాలపై నిరంతర సమీక్ష.రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన.తక్కువ వర్షపాతం నమోదైన జిల్లాలపై ప్రత్యేక దృష్టి.జిల్లాల వారీగా అత్యవసర సమీక్షలు ప్రజలకు, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలకు కార్యాచరణ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విను ప్రభావాన్ని సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ చైర్మన్గా తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.జిల్లెల.చిన్నారెడ్డి గారిని నియమించడం హర్షించదగ్గ విషయమని, భవిష్యత్తులో మరెన్నో కీలకమైన పదవులు చేపట్టి రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని గట్టు మన్యం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

# కాళికా మాత ఆలయం నిర్మాణానికి రూ. 51 వేల విరాళం

## దాత సిరిసాల. సాయినాథ్ ను ఘనంగా సన్మానించిన..

## జి.బుచ్చిబాబు గౌడ్ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ఘనపూర్

నీలగిరి వార్త

ఖిల్లా గణపురం, మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న కాళికామాత ఆలయం నిర్మాణం కోసం బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిరిసాల. సాయినాథ్ ఆదివారం ఆలయ కమిటీ నిర్వాహకులకు రూ 51. 000 వేలు విరాళాన్ని అందజేశారు. కాళికామాత ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ఆలయాలు భక్తి సామరస్యానికి ప్రతికలుగా నిలుస్తాయని అన్నారు. విశ్వబ్రాహ్మణ సంఘం మండల నాయకులు సిరిసాల. సాయినాథ్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు జి.బుచ్చిబాబు గౌడ్, నాయకులు బాలాంజనేయులు గౌడ్, ఆశన్న, సత్యనారాయణ, బెస్త.యాదగిరి, రామచందర్, వెంకటేష్, శ్రీను, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కమ్మరి.ఆంజనేయులు చారి, పులేందర్ చారి, వెంకటేష్, ప్రసాద్, రవి, సిద్దు, రమేష్, బ్రహ్మ చారి, ఆచారి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆగష్టు 7న బెంగళూరులో జరిగే ఓబీసీ 11వ మహాసభ ను విజయవంతం చేద్దాం

**బీసీ విద్యావంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ సంగని మల్లేశ్వర్ .**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గం ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆగస్టు 7న హలో బీసీ ఛలో బెంగుళూరులో జరిగే అఖిలభారత జాతీయ ఓబీసీ 11వ మహాసభలను విజయవంతం చేయాలని ముఖ్య అతిథిగా హాజరైన బీసీ సంక్షేమ సంఘం విద్యావంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ సంగని మల్లేశ్వర్ సమక్షంలో గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ ఆగస్టు 7న కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో నిర్వహించే అఖిలభారత జాతీయ ఓబీసీ 11వ మహా సభకు దేశవ్యాప్తంగా వేలాది మంది ఓబీసీ ప్రతినిధులు హాజరవుతున్న సభకు దేశవ్యాప్తంగా బీసీ కులగణన చేసి జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచాలని బీసీలకు 50% రాజకీయ రిజర్వేషన్లను కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సంగని మల్లేశ్వర్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా రేపు జరగబోయే వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో డిలిమిటేషన్, మహిళా బిల్లును పార్లమెంటులో ఆమోదించుకోవాలని చూస్తోందని దాన్ని ప్రతిపక్ష పార్టీలు పార్లమెంట్లో వ్యతిరేకించి ఆమోదించకుండా అడ్డుకోవాలని సూచించారు. డిలిమిటేషన్, మహిళా బిల్లు వల్ల బీసీలకు ఎలాంటి రాజకీయ ప్రయోజనం ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. దాని వల్ల అగ్ర కులాల రాజకీయ ప్రయోజనాల కోసమే మహిళా బిల్లు, డిలిమిటేషన్ బిల్లును కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తీసుకొస్తుందని అన్నారు. ఈ బిల్లుతో దేశవ్యాప్తంగా ఓబీసీలకు ఎటువంటి న్యాయం జరగదని తేల్చి చెప్పారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉద్యమిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆగస్టు 7న కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో జరిగే అఖిలభారత జాతీయ ఓబిసి 11వ మహాసభలను వరంగల్ జిల్లా వ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులతో పాటు మహిళా నాయకురాళ్ళు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఓబీసీ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్ జిల్లా అధికార ప్రతినిధి మరుపల వీరస్వామి కురుమ, యూత్ జిల్లా అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు నూనె రంజిత్ కుమార్ ముదిరాజ్, పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య, చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, నర్సంపేట పట్టణ నాయకులు గట్ల నర్సింహరాములు, తాబేటి ప్రకాష్, జక్కుల రేణుక, కర్రు రాధిక తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, కడియం శ్రీహరి సేవలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరిక

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు తెలంగాణ మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం చేపడుతున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై ఆర్ఆర్ బంగ్లా గ్రామ సర్పంచ్ సునీత కనకరాజు ఆదివారం ఎమ్మెల్యే శ్రీ కడియం శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆమెకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ చేరికతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లాకావత్ ధన్వంతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు కోల రవి గౌడ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తల్లిని కోల్పోయిన ఇద్దరు చిన్నారులకు అండగా రంగశాయిపేట యూత్ ఫోర్స్

**పోస్ట్ ఆఫీస్‌లో రూ.30 వేల ఫిక్స్డ్ డిపాజిట్.**

**తక్షణ అవసరాల కోసం నగదు సాయం.**

**మానవత్వాన్ని చాటిన రంగశాయిపేట యువత.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటకు చెందిన తోటకూరి మమత (భర్త: చేరాలు) చిన్న వయసులోనే క్యాన్సర్ మహమ్మారితో పోరాడుతూ ఇటీవల కన్నుమూశారు. ఆమె మృతితో ఇద్దరు చిన్నారులు నిత్య, అక్షర తల్లి ప్రేమకు దూరమై అనాథలయ్యారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి కూడా అత్యంత దయనీయంగా ఉండటంతో చిన్నారుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఈ విషాదాన్ని తెలుసుకున్న రంగశాయిపేట యూత్ ఫోర్స్ (ఆర్‌వైఎఫ్) సభ్యులు మానవత్వంతో స్పందించారు. తమకు చేతనైనంత మేరకు విరాళాలు సేకరించి, ఇద్దరు చిన్నారుల భవిష్యత్తు కోసం వారి పేర్లపై రూ.30 వేల ఫిక్స్డ్ డిపాజిట్‌ను పోస్టాఫీస్‌లో ఏర్పాటు చేశారు. శనివారం ఆ ఫిక్స్డ్ డిపాజిట్ బాండ్ పత్రాలను చిన్నారులకు అందజేశారు. అలాగే వారి తక్షణ అవసరాల కోసం రూ.1,016 నగదు సాయం కూడా అందించారు. ఈ సందర్భంగా ఆర్‌వైఎఫ్ బాధ్యులు మాట్లాడుతూ, చిన్న వయసులోనే తల్లిని కోల్పోయిన నిత్య, అక్షర కు మనోధైర్యాన్ని అందించి, ఆర్థికంగా అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. "ప్రార్థించే పెదవుల కంటే సాయం చేసే చేతులే గొప్పవి" అనే సందేశాన్ని ఆచరణలో చూపిస్తూ, భవిష్యత్తులో కూడా ఆ చిన్నారులకు అవసరమైన ప్రతి సహాయాన్ని అందించేందుకు ఆర్ వై ఎఫ్ ఎల్లప్పుడూ ముందుంటుందని భరోసా ఇచ్చారు. ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటిన రంగశాయిపేట యూత్ ఫోర్స్ సభ్యులను స్థానికులు హృదయపూర్వకంగా అభినందించారు. సమాజంలోని దాతలు, సేవాభావం కలిగిన వ్యక్తులు కూడా ఈ ఇద్దరు చిన్నారుల విద్య, భవిష్యత్తు కోసం తమ వంతు సహాయాన్ని అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్‌వైఎఫ్ బాధ్యులు, సభ్యులు, స్థానిక కాలనీ ప్రజలు, దాతలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ భద్రకాళి దేవాలయంలో శాకంబరి నవరాత్రుల సందర్భంగా 5వ రోజు

**అమ్మవారికి విరోధిని, వహ్నివాసిని, రూపాల్లో అలంకరణ.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవములు ఐదవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం గం॥ 04-00లకు నిత్యాహ్నికం పూర్తిచేసిన పిమ్మట అమ్మవారి ఉత్సవ మూర్తులలో ఇచ్ఛాశక్తిని కాళీ క్రమాన్ని అనుసరించి "విరోధిని" గాను షోడశీ క్రమాన్ని అనుసరించి "వహ్నివాసిని"లి గాను అంకరించి పూజారాధనలు నిర్వహించారు. విరోధిని నిత్య అమ్మవారు భక్తులకు శత్రు విజయము కలిగించును వహ్నివాసిని కర్మఫలప్రాప్తి కలిగించుటయేగాక ఐశ్వరాభివృద్ధి కల్గించునని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు మంచినీటి వసతి. ప్రసాద వితరణ తదితర ఏర్పాట్లు ఆలయ ఈఓఓ రామల సునీత పర్యవేక్షించారు. ఈరోజు ఆదివారం కూడా కావడంతో భక్తులు అమ్మవారి దర్శనమునకు పోటెత్తారు. వరంగల్ మహానగరంలోని కాజీపేట, హనుమకొండ, వరంగల్లోని పలు ప్రాంతాలకు చెందిన నారీమణులు ఆషాడ శు॥ పంచమిని పురస్కరించుకొని వందలాదిగా ఆలయానికి విచ్చేసి అమ్మవారికి సారె సమర్పించారు. ఈ రోజు పంచమి తిథి కావడంతో పంచమీ పంచభూతేషి పంచతన్మాత్రసాయికా అని లలితా సహస్రనామ ప్రమాణం. పంచభూతములకు ఈ జగన్మాతయే అధినాయకి. ఈ రోజు అమ్మవారికి సారె నమర్పించడవం వల్ల పంచభూతములకు ప్రీతి కలిగి ప్రకృతి నమతౌల్యం కలిగి ఉండి ప్రాణి కోటి సుఖసంతోషాలతో వర్ధిల్లుతుందని ముత్తయిదువులు అమ్మవారికి సారె నమర్పిస్తారని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు.





## హెర్నియా సర్జ్ 2026 రెండో రోజు

**క్లిష్ట హెర్నియా శస్త్రచికిత్సలపై ప్రత్యక్ష శిక్షణ.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వాసవి హాస్పిటల్, హెర్నియా సర్జ్--2026 ఆర్గనైజింగ్ చైర్మన్ డా. అప్పల సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హెర్నియా సర్జ్--2026 జాతీయ సదస్సు రెండో రోజు క్లిష్ట హెర్నియా శస్త్రచికిత్సలపై ప్రత్యక్ష శిక్షణా కార్యక్రమాలతో కొనసాగింది. దేశంలోని ప్రముఖ హెర్నియా శస్త్రవైద్యులు అత్యాధునిక శస్త్రచికిత్స విధానాలను ప్రత్యక్షంగా ప్రదర్శిస్తూ పాల్గొన్న వైద్యులకు శిక్షణ అందించారు. ఈ సందర్భంగా అత్యంత క్లిష్టమైన అడ్వాన్స్డ్ హెర్నియా శస్త్రచికిత్సలు, అబ్డోమినల్ వాల్ రీకన్‌స్ట్రక్షన్, కాంప్లెక్స్ ఇన్సిషనల్ హెర్నియా, రీకరెంట్ హెర్నియా వంటి కేసుల నిర్వహణపై సవివరంగా వివరించారు. శస్త్రచికిత్సలో అనుసరించాల్సిన ఆధునిక పద్ధతులు, సాంకేతిక నైపుణ్యాలు, సంక్లిష్ట పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రత్యక్షంగా వివరించారు. ఆర్గనైజింగ్ చైర్మన్ డా. అప్పల సుధాకర్ మాట్లాడుతూ, ఆధునిక హెర్నియా శస్త్రచికిత్సల్లో వైద్యులకు ప్రాయోగిక శిక్షణ అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన సుమారు 200 మంది శస్త్రవైద్యులు ఈ శిక్షణలో పాల్గొనడం ఆనందదాయకమని చెప్పారు. ఈ శిక్షణ ద్వారా యువ సర్జన్లు క్లిష్టమైన హెర్నియా శస్త్రచికిత్సలను సమర్థంగా నిర్వహించే నైపుణ్యాన్ని పెంపొందిం చుకుంటారని పేర్కొన్నారు. సదస్సులో పాల్గొన్న వైద్యులు ప్రత్యక్ష శస్త్రచికిత్సలను ఆసక్తిగా వీక్షించి, నిపుణులతో సందేహాలను నివృత్తి చేసుకున్నారు. శాస్త్రీయ చర్చలు, సాంకేతిక అంశాలపై జరిగిన పరస్పర చర్చలు వైద్యులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కో-చైర్మన్లు డా. బి. రాజ్ సిద్ధార్థ్, డా. శ్రీనివాస్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. సుబ్రహ్మణ్యేశ్వర బాబు, కో-సెక్రటరీలు డా. వెంకటన్న ఎం., డా. ఎన్. ప్రశాంత్ రెడ్డి, డా. రూపా బి., డా. హజ్రతయ్య, ట్రెజరర్ డా. గోపి తుపాకర్తో పాటు ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




## 42వ డివిజన్లో తొలిఏకాదశి పర్వదిన సందర్భంగా జరిగే

**బీరన్న బోనాల పండుగకు.**

**మంత్రి కొండా సురేఖ మురళీధర్ దంపతులను ఆహ్వానించిన.**

**డివిజన్ కురుమ కుల సంఘం సభ్యులు.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఆదివారం రంగశాయిపేట్ 42వ డివిజన్ లో జులై 25వ తేదిన శనివారం రోజున జరిగే బీరన్న బోనల పండుగకు (తొలిఏకాదశి) రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ మురళీధర్ ను వారి నివాసంలో రాం నగర్ లో కలిసి శాలువాతో సత్కారించి ముఖ్య అతిథిగా ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కురుమ కుల సంఘం అధ్యక్షులు మండల హరీష్, ప్రధాన కార్యదర్శి జినుక రమేష్, గౌరవ అధ్యక్షులు మండల సీతారాములు, కురుమ కుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మామునూరు విమానాశ్రయం నిర్మాణంలో

**ప్రముఖ స్థపతి డా. ఈమని శివనాగి రెడ్డితో.**

**కాకతీయ వైభవ ప్రాథమిక నమూనాను పరిశీలించి.**

**మామునూరు ఎయిర్‌పోర్టు డిజైన్ నమూనాలపై సవివరంగా చర్చ.**

**కాకతీయ కళాతోరణం, వేయి స్తంభాల ఆలయ శిల్ప వైభవం ప్రతిబింబించేలా నిర్మాణం చేపట్టాలని కోరిన.**

**వరంగల్ ఎం.పీ. కడియం కావ్య**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ చరిత్ర, సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పేలా విమానాశ్రయం రూపకల్పన చేయాలని ఆకాంక్ష వరంగల్ చారిత్రక వారసత్వాన్ని భావితరాలకు చాటిచెప్పేలా, కాకతీయుల కళా వైభవానికి ప్రతీకగా నిలిచే విధంగా మామునూరు విమానాశ్రయం నిర్మాణం జరుగుతుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య అన్నారు. ఈ మేరకు హైదరాబాద్‌లో భారతీయ దేవాలయ వాస్తుశిల్పం, శిల్పశాస్త్రం, వారసత్వ పరిరక్షణ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న ప్రముఖ స్థపతి, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి డా. ఈమని శివనాగి రెడ్డి తో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డా. ఈమని శివనాగి రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం మామునూరు విమానాశ్రయం నిర్మాణానికి సంబంధించిన పలు డిజైన్ నమూనాలను పరిశీలించి, వాటిపై సవివరంగా చర్చించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు మామునూరు విమానాశ్రయం రూపకల్పనలో వరంగల్ చారిత్రక విశిష్టత, కాకతీయుల వారసత్వం స్పష్టంగా కనిపించేలా డిజైన్ రూపొందించాలని ఎంపీ సూచించారు. ఇందుకోసం వరంగల్ చరిత్రకు సంబంధించిన మరిన్ని వివరాలు, నిర్మాణ శైలులు, వారసత్వ కట్టడాల ప్రత్యేకతలను అధ్యయనం చేయాలని కోరారు. విమానాశ్రయం రూపకల్పనలో కాకతీయుల శిల్పకళా వైభవం, వాస్తు సంప్రదాయాలు, వరంగల్ చారిత్రక గుర్తింపును ప్రతిబింబించే అంశాలను పొందుపరచాలని వరంగల్ డాక్టర్ కడియం కావ్య గ వారిని కోరారు. దేశ విదేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు విమానాశ్రయంలో అడుగుపెట్టిన క్షణం నుంచే వరంగల్ గొప్ప చారిత్రక, సాంస్కృతిక నగరమనే భావన కలిగేలా నిర్మాణ శైలి ఉండాలని ఎంపీ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా కాకతీయ కళాతోరణం, వేయి స్తంభాల ఆలయం, కాకతీయుల అద్భుత శిల్ప సంపదను ప్రతిబింబించే ఆకృతులు, నమూనాలు



విమానాశ్రయ నిర్మాణంలో కనిపించేలా చూడాలని ఈ సందర్భంగా కోరారు. వరంగల్‌కు గర్వకారణంగా నిలిచే ఈ విమానాశ్రయం, భవిష్యత్ తరాలకు కాకతీయుల చారిత్రక వారసత్వాన్ని పరిచయం చేసే సాంస్కృతిక చిహ్నంగా రూపుదిద్దుకోవాలని ఎంపీ డా. కడియం కావ్య ఆకాంక్షించారు.

# పదవ తరగతి మెరిట్ విద్యార్థులకు సన్మానం

**నీలగిరి వార్త:**

గురుకుల రాష్ట్ర కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతిలో మెరిట్ సాధించిన విద్యార్థి విద్యార్థులకు ఈరోజు హైదరాబాద్ ఎల్బీనగర్ కొత్తపేట బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో విద్యార్థిని విద్యార్థులకు గురుకుల రాష్ట్ర నాయకత్వం విద్యార్థుల కోసం పనిచేస్తున్నా నాయకులకు మెరిట్ విద్యార్థులకు సన్మానం చేసే అవకాశం కల్పించారు. అందులో భాగంగా నల్గొండ విద్యార్థిని దివ్యశ్రీ కి 545 మార్కులు సాధించిన వారికి వారి నాన్న గారికి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోరుమంతుల సురేందర్ రాష్ట్ర నాయకులు మహిళా నాయకురాలు పాల్గొన్నారు.




# లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షునిగా లయన్ డాక్టర్ పనకంటి భాస్కరరావు

## కార్యదర్శిగా లయన్ ఎండి ఉస్మాన్

## ట్రెజరర్ గా లయన్ నరేందర్ రెడ్డి గంట్ల ఎన్నిక

**నీలగిరి వార్త:**

లయన్స్ క్లబ్ ఆఫ్ రామన్నపేట 23 వ వ్యవస్థాపక దినోత్సవం జెపి గార్డెన్లో ఏర్పాటు చేయనైనది 2026- 27 లైన్ స్టిక్ ఇయర్ కు నూతన అధ్యక్షులుగా లయన్ డాక్టర్ భాస్కరరావు పనగంటి,కార్యదర్శిగా లయన్ ఎండి ఉస్మాన్, ట్రెజరర్ లయన్ నరేందర్ రెడ్డి,గంట్ల నూతనంగా ఎన్నుకోవడం జరిగింది. వీరినీ లయన్స్ క్లబ్ రామన్నపేట సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఎన్నుకున్నారు.ఈ వ్యవస్థాపక దినోత్సవానికి ముఖ్యఅతిథిగా పూర్వ గవర్నర్ లయన్ మదన్మోహన్ రేపాల వ్యవస్థాపక దినోత్సవ కార్యవర్గానికి ప్రమాణస్వీకరానికి అతిథిగా లయన్ రఘుపతి,హాజరైనారు.ఈ కార్యక్రమంలో నేతి నిమ్మల పిచ్చయ్య,అలుగువెల్లి కరుణాకర్ రెడ్డి,కర్నాటి రమేష్,సంజీవరెడ్డి, రవీందర్ రావు, జింకల ప్రభాకర్,చాటర్ ప్రెసిడెంట్ లయన్ కృష్ణారెడ్డి,యాపాల సిద్ధప్ప ,నరసింహారెడ్డి, గాలయ్య ,బిక్షం రెడ్డి, సురేందర్ రావు,శంకర్, అనంతరెడ్డి,అనువర్ణాదేవి, సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.




# జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శేరిలింగంపల్లి : జర్నలిస్టులు

## సామాజిక సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ ఘనంగా జన్మదిన వేడుకలు

**నీలగిరి వార్త:**

చందానగర్ కు చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు, బిల్డరు వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ మిరియాల రాఘవరావు కుమారుడైన కాంగ్రెస్ యువ నాయకుడు మిరియాల ప్రీతమ్ జన్మదిన వేడుకలు ఆదివారం శేరిలింగంపల్లిలోని చందానగర్ లోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి ప్రాంతానికి చెందిన పలువురు జర్నలిస్టులు ప్రీతమ్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సీనియర్ బి.కృష్ణ, అశోక్, రామకృష్ణ గౌడ్, రవీందర్ రెడ్డి, కర్ర బాబు, శ్రీకాంత్, ఉప్పరి రమేష్, విజయ్, పాల్గొని, మిరియాల ప్రీతమ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజలకు మరింత చేరువై సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ యువతకు ఆదర్శంగా నిలవాలని వారు అభిలషించారు. మిరియాల ప్రీతమ్ యువత సమస్యల పరిష్కారంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలలో ఎల్లప్పుడూ ముందుండి ప్రజల మన్ననలు పొందుతున్నారని వారు పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తూ ప్రజలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. జన్మదిన వేడుకలలో కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్నేహితులు పెద్ద ఎత్తున హాజరై మిరియాల ప్రీతమ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# మన కాలనీ మన బాధ్యత కార్యక్రమం

## మొక్కలు నాటిన పి ఎ సి చైర్మన్ గాంధీ..కార్పొరేటర్లు

**నీలగిరి వార్త:**

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఇందిరా హిల్స్ కాలనీ లో కాలనీ ప్రెసిడెంట్ వెంకట్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన మన కాలనీ మన బాధ్యత అనే థీమ్ తో స్వచ్ఛ ఇందిరా హిల్స్ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ మన కాలనీ మన బాధ్యత అనే థీమ్ తో స్వచ్ఛ కాలనీ గా ఇందిరా హిల్స్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు వచ్చిన కాలనీ ప్రెసిడెంట్ వెంకట్ నాయక్ ని కాలనీ వాసులను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను అని

**పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు.**

ఇందిరా హిల్స్ కాలనీ, ఇతర కాలనీల ఆదర్శంగా నిలిచింది అని, కాలనీ లో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మొక్కలు నాటాలి అని, మొక్కలు నాటడం సామాజిక బాధ్యత అని, మొక్కలు నాటడం వలన పర్యావరణం కాపాడిన వారిమి అవుతామని, మొక్కే శ్రీరామ రక్ష అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు, కాలనీ వాసులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.




# వనపర్తి జిల్లా రైస్ మిల్లర్స్ అధ్యక్షురాలు ధనలక్ష్మి శేఖర్ గారిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్.జిల్లెల.చిన్నారెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుల

**నీలగిరి వార్త:**

వనపర్తి జిల్లా రైస్ మిల్లర్స్ యూనియన్ అధ్యక్షుల ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి హాజరై అధ్యక్షురాలుగా ఎన్నికైన ధనలక్ష్మి శేఖర్ గారిని, తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్. జిల్లెల.చిన్నారెడ్డి గారు శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా

**డా.జి.చిన్నారెడ్డి గారు మాట్లాడుతూ..**

ప్రజా ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతు బీమా ,రైతు భరోసా అందిస్తుంది అని,రైతుల సంక్షేమమే రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది అని అన్నారు.రైస్ మిల్లర్ల యూనియన్ ల నాయకత్వం రైతులు, వ్యాపారులు, వినియోగదారుల మధ్య వారధిగా నిలవాలని అన్నారు.రైస్ మిల్లర్లు వ్యవసాయ రంగ అభివృద్ధిలో కీలకమైన పాత్ర పోషిస్తున్నారు అని అన్నారు. రైతులు పండించిన ధాన్యానికి విలువను జోడించి ప్రజలకు నాణ్యమైన బియ్యాన్ని అందించడం రైస్ మిల్లర్ల గొప్ప సేవ అని అన్నారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు రైస్ మిల్లర్ల సహకారం ఎంతో అవసరం అని అన్నారు. బియ్యం నాణ్యత ప్రమాణాలను పాటించడం ద్వారా వినియోగదారుల విశ్వాసాన్ని మరింత పెంచుకోవాలని అన్నారు. ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. ఐకమత్యంతో పనిచేస్తే ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుంది అని అన్నారు. వనపర్తి జిల్లా రైస్ మిల్లర్స్ యూనియన్ రాష్ట్రంలో ఆదర్శ సంస్థగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు. నూతన అధ్యక్షులకు, కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధూళి పూర్ గ్రామ సర్పంచి టీ. సిందూజా శేఖర్ రెడ్డి, బి.శివ ప్రసాద్ రెడ్డి, రైస్ మిల్లర్ల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.



# చిలుకటోని పల్లి గ్రామంలో భారీ మొసలి పట్టివేత

## సురక్షితంగా బంధించిన సాగర్ స్నేక్స్ సొసైటీ.

**నీలగిరి వార్త: .**

పెద్దమండడి మండలం, చిలుకటోని పల్లి గ్రామ పరిధిలోని, ఆదివారం రోజు ఊక చెట్టు వాగులో, ఒక భారీ మొసలి ప్రత్యక్షం కావడంతో స్థానిక గ్రామస్తులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. వాగు సమీపంలోని కాలువ పక్కన సుమారు 15 ఫీట్ల లోతులో ఉన్న ఒక గుంతలో ఈ భారీ మొసలి దాగి ఉంది.విషయం గమనించిన స్థానిక రైతులు సర్పంచ్ ఎం.రమేష్ గార్కి సమాచారం ఇచ్చారు. వెంటనే వన్యప్రాణి సంరక్షకులకు సమాచారం అందించారు. సర్పంచ్ ఇచ్చిన సమాచారంతో సాగర్ స్నేక్స్ సొసైటీ అధ్యక్షులు కృష్ణసాగర్ తన బృందంతో కలిసి వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు.కాలువ పక్కన ఉన్న లోతైన గుంతలో ఉన్న మొసలిని అత్యంత చాకచక్యంగా, ఎవరికీ ఎటువంటి హాని కలగకుండా సురక్షితంగా బంధించారు. పట్టుబడిన ఈ మొసలి సుమారు 8 ఫీట్ల పొడవు, 150 కేజీల బరువు ఉన్నట్లు నిర్ధారించారు.ఈ రెస్క్యూ ఆపరేషన్‌లో అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్ శశాంక్ పర్యవేక్షణలో సాగర్ స్నేక్స్ సొసైటీ సభ్యులు నవీన్, కాజా తదితరులు పాల్గొని మొసలిని విజయవంతంగా పట్టుకున్నారు. సమయానికి స్పందించి మొసలిని బంధించి, ప్రమాదం తప్పించిన స్నేక్స్ సొసైటీ అధ్యక్షులు కృష్ణ సాగర్ ని. సభ్యులను గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. సురక్షితంగా బంధించిన ఈ మొసలిని అటవీ శాఖ నిబంధనల ప్రకారం సమీపంలోని సురక్షిత జలాశయంలోకి విడుదల చేయనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ముమ్మల. రమేష్, గోపాల్ , ముమ్మల బాబు ,చిన్న రాములు నరేందర్, శీను గ్రామస్తులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కరాటే మెగా బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్

## ముఖ్య అతిథులుగా ప్రీతం రెడ్డి గారు

**నీలగిరి వార్త: .**

హైదరాబాద్ మహానగరంలోని కూకట్ పల్లి లోని, ఫోర్త్ ప్లేస్ కమ్యూనిటీ హాల్ ఆవరణ లో గాడ్స్ ఆన్ వారియర్స్ షోతో ఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో మెగా బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ ని నిర్వహించడం జరిగింది. ఈ బెల్టు గ్రేడింగ్ టెస్ట్ అని పృథ్వీరాజ్ ,సోను (అరుణ్ కుమార్ ) గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ బెల్టు గ్రేడింగ్ టెస్ట్ లో దాదాపు 60 మంది విద్యార్థి విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు ఈ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ కి చీఫ్ ఎగ్జామినేర్ గా ఫౌండర్ అబ్దుల్ నబీ గారు పాల్గొని విద్యార్థి విద్యార్థినులకు ఫండమెంటల్ బేసిక్ కాంబినేషన్, కిక్స్ లెగ్ లిఫ్టింగ్ మరెన్నో విభాగాలలో చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థి విద్యార్థులకు ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన కూకట్ పల్లి నాయకులు ప్రీతం రెడ్డి గారు పాల్గొని విద్యార్థులకు బెల్ట్ సర్టిఫికెట్లు అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కరాటే అకాడమీకి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా బెల్టు సర్టిఫికెట్ అందుకున్న చిన్నారులతో పాటు వారి తల్లిదండ్రులకు అభినందించడం జరిగింది చిన్న వయసు నుంచే విద్యార్థులకు కరాటే అభ్యసించడం వల్ల మానసికంగా శారీరకంగా ఎంతో దోహదపడుతుందని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ఇంచార్జ్ పృథ్వీరాజ్ గారు ముఖ్య అతిథులకు శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీశైలం జి హరీష్ యాదవ్ జాఫర్ సాదిక్ ఇంతియాజ్ మహేష్ అనిత జే సుమ తదితరులు విద్యార్థులను అభినందించడం జరిగింది.




# ప్రజల ప్రాణ భద్రతే మా ప్రధమ ప్రాధాన్యత

**నీలగిరి వార్త:**

ప్రజల ప్రాణ భద్రతే మా ప్రధమ ప్రాధాన్యత అని సర్పంచ్ కర్రె మాధవి కరుణాకర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలో తుర్కపల్లి నుండి యాదగిరిగుట్ట కు వెళ్లే ప్రధాన రహదారిపై రోడ్డు అడ్డంగా చేరిన మట్టిని ప్రమాదాల నివారణ దృశ్య జెసిపి సహాయంతో మట్టిని తొలగించి, రాకపోతే హ్యాపీగా జరిగేలా చర్యలు చేపట్టినట్టు తెలిపారు.ఈ మార్గంలో నిత్యం వందలాదిమంది వాహనదారులు ప్రయాణిస్తున్న నేపథ్యంలో రాత్రి వేళలో వర్షం సమయంలో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉండందున ముందస్తు జాగ్రత్తగా చర్యగా ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు



# అంబరాలు అంటిన కాంగ్రెస్ నాయకులు మిరియాల ప్రీతం జన్మదిన వేడుకలు

నీలగిరి వార్త

శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ లో యువనాయకులు మిరియాల ప్రీతం జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ పార్లమెంట్ సభ్యులు వి హనుమంత్ రావు , టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ , పీసీసీ జనరల్ సెక్రటరీ ఆర్ లక్ష్మణ్ యాదవ్,పఠాన్ చేరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ , సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు తో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ మాజీ రాగం నాగేందర్ యాదవ్ శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రీతం యువతకు ఆదర్శంగా నిలుస్తూ.. ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుంటారని కొనియాడారు. డివిజన్ అభివృద్ధి కోసం యువనాయకత్వం ఎంతో అవసరమని, ప్రీతం లాంటి యువకులు మరింత ముందుకు వచ్చి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సోమదాస్, మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, సీనియర్ నాయకులు, కొండల్ రెడ్డి, శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, వినయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.






# కరాటే బెల్టులు, సర్టిఫికెట్ల పంపిణీ చేసిన ప్రీతమ్ రెడ్డి..

## కరాటే కేవలం ఆత్మరక్షణే కాదు, క్రమశిక్షణ, శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించే గొప్ప కళ.. ప్రీతమ్ రెడ్డి..




నీలగిరి వార్త

కూకట్ పల్లి నియోజకవర్గం కే పి హెచ్ బి 4వ ఫేస్ షటిల్ కోర్ట్ నందు స్థానికంగా నిర్వహించిన కరాటే పోటీలలో గెలుపొందిన వారికీ బెల్టులు, సర్టిఫికెట్ల పంపిణీ చేశారు. గాడ్స్ ఓన్ వారియర్స్ షోటోకన్ కరాటే అకాడమీ వారి ఆధార్యంలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిహెచ్ఎంసి కాంటెస్టెడ్ కార్పొరేటర్ ప్రీతమ్ రెడ్డి, సూర్య ఉదయం దినపత్రిక తెలంగాణ ఎడిటర్ బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరాటే అకాడమీ మాస్టర్ అబ్దుల్ నబీ ఫౌండర్ మాస్టర్ వీ పృథ్వీరాజ్, సీనియర్ మాస్టర్ శ్రీశైలం, శ్రీనివాస్ లు ముఖ్య అతిధులను శాలువాలతో సన్మానించారు. అనంతరం పోటీలను ప్రారంభించారు. వివిధ స్థాయిల్లో శిక్షణ పూర్తి చేసి బెల్ట్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు అతిథులు బెల్టులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే కేవలం ఆత్మరక్షణ విద్య మాత్రమే కాకుండా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించే గొప్ప కళ అని పేర్కొన్నారు. విద్యార్థులు నిరంతరం సాధన చేస్తూ రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు. కరాటే మాస్టర్ పృథ్వి రాజ్, సీనియర్ మాస్టర్ శ్రీశైలం లు మాట్లాడుతూ, విద్యార్థులు ఎంతో కృషితో శిక్షణ పూర్తి చేసి బెల్ట్ పరీక్షల్లో విజయవంతంగా ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. తల్లిదండ్రులు అందించిన సహకారం వల్లే విద్యార్థులు ఈ విజయాలను సాధించగలిగారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు హుస్సేన్, బిజేఎంఎం జిల్లా స్పోక్స్ పర్సన్ సులోచన, బీజేవైఎం నాయకులు భార్గవ్, శ్యామ్, విద్యార్థుల తల్లిదండ్రులు స్థానికులు పాల్గొన్నారు..

# రూ.50 వేల విలువైన సెల్‌ఫోన్‌ను యజమానికి అప్పగించిన నిజాయితీ గల ఆటో డ్రైవర్‌ను అభినందించిన జిల్లా ఎస్పీ డి.జానకి..

నీలగిరి వార్త

ప్రయాణికుడు ఆటోలో ప్రయాణిస్తున్న సమయంలో ప్యాంటు జేబులో నుంచి జారిపడి సీటు పక్కనున్న సందులో పడిపోయిన సుమారు రూ.50 వేల విలువైన సెల్‌ఫోన్‌ను ఎలాంటి స్వార్థం లేకుండా పోలీసుల ద్వారా యజమానికి అప్పగించిన ఆటో డ్రైవర్ అబ్దుల్ హాఫీజ్ నిజాయితీని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి, అభినందించారు.ఆదివారం ఉదయం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి వెంకట్ రాజు తెలంగాణ చౌరస్తా నుండి రైల్వే స్టేషన్‌కు ఆటోలో ప్రయాణించారు. ప్రయాణిస్తున్న సమయంలో ఆయన ప్యాంటు జేబులో ఉన్న సెల్‌ఫోన్ జారి ఆటో వెనుక సీటు పక్కనున్న సందులో పడిపోయింది. రైల్వే స్టేషన్ వద్ద ఆటో దిగిన అనంతరం కొంతసేపటికి తన సెల్‌ఫోన్ కనిపించకపోవడంతో, అది ఆటోలోనే మరిచిపోయినట్లు గుర్తించి మహబూబ్‌నగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఇదిలా ఉండగా, ప్రయాణికుడిని రైల్వే స్టేషన్ వద్ద దించిన అనంతరం ఆటో డ్రైవర్ అబ్దుల్ హాఫీజ్కు కాటన్ బాక్సులు తరలించే మరో ఆర్డర్ రావడంతో ఆ పనికి వెళ్లారు. పని పూర్తయిన తర్వాత తన ఆటో వెనుక సీట్లను శుభ్రం చేస్తున్న సమయంలో సీటు పక్కనున్న సందులో సెల్‌ఫోన్ కనిపించింది. అది తన ఆటోలో ప్రయాణించిన వ్యక్తిదేనని భావించిన ఆయన, యజమానికి తిరిగి అందించాలనే ఉద్దేశంతో సెల్‌ఫోన్‌ను భద్రంగా తీసుకుని టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు బయలుదేరారు.అదే సమయంలో టూ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఫిర్యాదు ఆధారంగా సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలిస్తున్న సమయంలో ఆటో డ్రైవర్ అబ్దుల్ హాఫీజ్ స్వచ్ఛందంగా సెల్‌ఫోన్‌తో పోలీస్ స్టేషన్‌కు చేరుకుని టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇజాజుద్దీన్,కి అప్పగించారు. అనంతరం టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇజాజుద్దీన్ సెల్‌ఫోన్‌ను దాని యజమాని వెంకట్ రాజుకు అప్పగించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ అబ్దుల్ హాఫీజ్ ప్రదర్శించిన




నిజాయితీని కొనియాడుతూ శాలువా కప్పి సత్కరించారు.ఈ విషయం తెలుసుకున్న మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ ఆటో డ్రైవర్ అబ్దుల్ హాఫీజ్‌ను ప్రత్యేకంగా అభినందిస్తూ, సమాజంలో ఇటువంటి నిజాయితీ గల వ్యక్తులు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు. ఇతరుల ఆస్తి తమకు లభించినప్పుడు దానిని యజమానికి లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు అప్పగించడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆమె తెలిపారు. ఆటో డ్రైవర్ అబ్దుల్ హాఫీజ్ చూపిన నిజాయితీ, బాధ్యతాయుతమైన వైఖరి సమాజానికి ఆదర్శప్రాయమని ఎస్పీ ప్రశంసించారు.

# ఎల్.ని.నో కమిటీ చైర్మన్‌గా డా.జి. చిన్నారెడ్డి నియామకం హర్షణీయం

## ఎమ్మెల్యే తూడి. మేఘారెడ్డి, వనపర్తి

నీలగిరి వార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎల్.ని.నో(L. Ni.No)ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీకి చైర్మన్‌గా తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.జిల్లెల.చిన్నారెడ్డి గారిని నియమించడం హర్షించదగిన విషయమని వనపర్తి శాసనసభ్యులు తూడి.మేఘారెడ్డి గారు పేర్కొన్నారు. ఎల్.ని.నో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులు, తాగునీరు, సాగునీరు, వ్యవసాయం, విద్యుత్ వంటి కీలక అంశాలపై ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టేందుకు ఈ కమిటీ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించడం, తక్కువ వర్షపాతం నమోదయ్యే జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించడం, జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహించడం ద్వారా ప్రజలకు, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సమర్థవంతమైన కార్యాచరణ అమలు అవుతుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. డా.జి.చిన్నారెడ్డి గారి అనుభవం, పరిపాలనా దక్షత రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతాయని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో కమిటీ సమర్థవంతంగా పనిచేసి రైతాంగానికి, ప్రజలకు అండగా నిలుస్తుందని అనపర్తి ఎమ్మెల్యే టీ.మేగారెడ్డి ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# వనపర్తి జిల్లా అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన సయ్యద్.పాషను సన్మానించిన

## పలుస.శంకర్ గౌడ్ సాహితీ కళా వేదిక అధ్యక్షులు వనపర్తి జిల్లా

నీలగిరి వార్త .

తేదీ 19-07-2026 నాడు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నిక కాబడినా సందర్భంగా, వనపర్తి పట్టణంలోని కళ్యాణ సాయి ఫంక్షన్ హాలులో జరిగిన ప్రోగ్రామ్ లో పాల్గొని, సయ్యద్.పాషాను పి.శంకర్ గౌడ్ శాలువా తో ఘనంగా సన్మానించారు. వైస్ ప్రెసిడెంట్ గా రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కారం కోసం కృషి చెయాలని పి.శంకర్ గౌడ్ కోరారు. వనపర్తి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ శ్రీరంగాపూర్ మండల కేంద్రం లో సంబందించిన సయ్యద్.పాషాను జిల్లా ఉపాధ్యక్షులు ఎన్నిక చెయ్యడం అభినందించ ధగ్గ విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో సాహితీ కళా వేదిక సభ్యులు బైరోజు చంద్రశేఖర్, దేశి రాములు, మాజీ కౌన్సిలర్లు జి.జె.శ్రీనివాసులు, గులాం.ఖాదర్, లెక్చరర్ కురుమూర్తి, ఉపాధ్యాయులు కురుమూర్తి, తధితరులు పాలుగొన్నారు.




# భవిష్యత్తు మీదే... ప్రజా సమస్యలపై గళమెత్తండి...






## బీఆర్ఎస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురావడంలో యువతదే కీలకపాత్ర...

## పార్టీ సంస్థాగత నిర్మాణంలో యూత్ కి కీలక బాధ్యతలు...

## యూత్ డిక్లరేషన్,గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ చేసిన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి..

నీలగిరి వార్త

భవిష్యత్తు మీదే ప్రజా సమస్యలపై గళం ఎత్తండి బి ఆర్ఎస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకొని రావడంలో యువకుల పాత్ర కీలకం అని స్థానిక మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి, ఆల ప్రీతి రెడ్డి అన్నారు. ఆదివారం దేవరకద్ర నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు,కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశమైన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, ఆల ప్రీతి రెడ్డి, మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలోని భూత్పూర్ మండల పరిధిలో అన్నాసాగర్ గ్రామంలో దేవరకద్ర నియోజకవర్గంలో బీఆర్ఎస్ యువ నాయకులు, కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశ మయ్యారు .ఇప్పటికే గ్రామాల వారీగా పార్టీ బలోపేతంపై సమావేశాలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యేయువజన విభాగం బలోపేతం చేయాలనే లక్ష్యంతో వారితో సమావేశమై దిశా నిర్దేశం చేస్తారు.ఈ సమావేశంలో నియోజకవర్గం నలుమూలల నుండి పెద్ద ఎత్తున యువ నాయకులు,కార్యకర్తలు హాజరయ్యారు.సమావేశానికి హాజరైన యువతనుద్దేశించి మాజీ ఎమ్మెల్యే ఆల



వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ,కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కు కోల్పోకుండా చూడాలన్నారు.గ్రామ స్థాయిలో ఒక్కో బీఆర్ఎస్ కార్యకర్త సైనికుడిగా పని చేయాలన్నారు.మళ్ళీ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో యువతదే కీలకపాత్ర అన్నారు.నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యలపై పోరాడితే భవిష్యత్తు అంత మీదేనని భరోసానిచ్చారు.బీఆర్ఎస్ పార్టీ నూతన కమిటీల్లో యువతకు ప్రాధాన్యం ఇస్తామన్నారు.సంస్థాగత నిర్మాణంలో భాగంగా యూత్ కి ఎక్కువ అవకాశాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందని,అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. ముఖ్యంగా యూత్ డిక్లరేషన్,ఆరు గ్యారెంటీ ల పేరుతో కాంగ్రెస్ అన్ని వర్గాలను మోసం చేసింద న్నారు. యువత హస్తం పార్టీ మోసాలపై గళం వినిపించాలన్నారు.రెండున్నర ఏండ్లుగా ఇచ్చిన హామీల అమలు గాలికి వదిలేసిన కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ వైఫల్యాల పై ప్రజలను చైతన్యం చేస్తూ.. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిపై వాయిస్ గట్టిగా వినిపించాలన్నారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీగా కాంగ్రెస్ అరాచకాలపై గట్టిగా పోరాడి. కేసీఆర్ నీ మరోసారి సీఎం చేయడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ మాజీ మండల అధ్యక్షులు బూత్ కమిటీ అధ్యక్షులు పార్టీ సర్పంచులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ముక్తేశ్వర శివాలయంలో అన్నదాన కార్యక్రమం

**కోటగిరి, జూలై 19, నీలగిరి వార్త ప్రతినిధి.**

కోటగిరి మండల కేంద్రంలోని బ్రాహ్మణ గల్లీలు శ్రీ ముక్తేశ్వర శివాలయంలో మూడు రోజుల నుంచి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు వర్షాలు బాగాపడి పాడిపంటలు పండాలని అనే ఉద్దేశంతో మూడు రోజులు శివాలయంలో గర్భగుడిలో నీటిని ముత్తైదువలతో కడవలెత్తుకొని గర్భగుడిలో నింపారు మూడు రోజుల కూడా రోజు రాత్రి వేళలు వర్షం పడింది అందుకు రైతులు కూడా సంతోషించారు ఎండిపోతున్న పంటలు ఒక 15 రోజుల వరకు వర్షము ద్వారా వేసిన పంటలకు దక్కుతాయన్నారు. ఈ సందర్భంగా సోమవారం రోజు శ్రీ ముక్తేశ్వర శివాలయంలో వేదమంత్ర పాండిత్తులు రాజు మహారాజ్, దత్తాత్రేయ, కులకర్ణి అనిల్, రమేష్, వారి ఆధ్వర్యంలో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాన్ని చేసి హారతినిచ్చి నైవేద్యాన్ని ప్రసాదం సమర్పించారు. వివిధ కాలనీ నుంచి వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్, బీర్కూర్ శ్యామ్, బ్రాహ్మణ గల్లీలో కాలనీవాసులందరూ, ముక్తేశ్వర శివాలయ కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు.





## కామారెడ్డి పట్టణ కన్యకా పరమేశ్వరి ఆలయంలో వరాహి మాత విగ్రహాన్ని బహుకరించిన కూర శ్రీనివాస్ దంపతులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



కామారెడ్డి పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న శ్రీ వరాహి మాత నవరాత్రి మహోత్సవాల సందర్భంగా, కామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యులు కూర శ్రీనివాస్ దంపతులు భక్తిశ్రద్ధలతో శ్రీ వరాహి మాత విగ్రహాన్ని ఆలయానికి బహుకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, దంపతులను వేదాశీర్వచనాలతో ఆశీర్వదించారు. వరాహి మాత అనుగ్రహంతో సమాజంలో సుఖశాంతులు, ఐకమత్యం, ఆధ్యాత్మిక చైతన్యం మరింత పెరగాలని వారు ఆకాంక్షించారు. ఈ సేవా కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు మరియు భక్తులు అభినందిస్తూ, కూర శ్రీనివాస్ దంపతుల సేవాభావాన్ని ప్రశంసించారు. వరాహి మాత నవరాత్రి ఉత్సవాలు భక్తుల విశేష పాల్గొనికతో వైభవంగా కొనసాగుతున్నాయి.

## బీబీపేట్ మండలానికి నూతన వెటర్నరీ ఆసుపత్రి మంజూరు

### ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ సాధ్విక సాయినాథ్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

బీబీపేట్ మండలానికి రూ. 17.50 లక్షల వ్యయంతో నూతన వెటర్నరీ ఆసుపత్రిని మంజూరు చేయించినందుకు గాను, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ని బీబీపేట్ సర్పంచ్ సాధ్విక సాయినాథ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా, మండల ప్రజల అవసరాలను గుర్తించి, పశువైద్యశాల ఏర్పాటుకు కృషి చేసినందుకు షబ్బీర్ అలీ కి సర్పంచ్ సాధ్విక సాయినాథ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నూతన ఆసుపత్రి నిర్మాణం ద్వారా మండలంలోని పశువులకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.



## ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించాలి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఎల్ నినో కారణంగా రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ ప్రణాళికల రూపకల్పనకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు. శనివారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, సాగునీరు, విద్యుత్ రంగాల్లో తీసుకోవలసిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ నెల 20న జిల్లా ఇంచార్జి మంత్రి నేతృత్వంలో నిర్వహించే ఉమ్మడి జిల్లా సమావేశంలో ప్రస్తుతం నెలకొని ఉన్న పరిస్థితులపై చర్చించి, ప్రత్యామ్నాయ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రస్తుత ప్రతికూల పరిస్థితుల్లో అవసరమైన చర్యలు తీసుకోవడానికి అన్ని శాఖలు ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని అన్నారు. ఎక్కడా తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజలు నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని, విద్యుత్ కోతలు లేకుండా నిరంతర విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, డిఎంహెచ్వో వెంకట్, డిప్యూటీ కలెక్టర్ రవితేజ, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి , జిల్లా సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





## సుభాష్ రోడ్‌లో నూతన "రామ్ ఫుట్‌వేర్" షాపును ప్రారంభించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలోని సుభాష్ రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన రామ్ ఫుట్‌వేర్ షాపును టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపు యజమానులకు శుభాకాంక్షలు తెలియజేసిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, వ్యాపారంలో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ప్రజలకు మంచి నాణ్యత కలిగిన పాదరక్షలను అందుబాటు ధరలకు అందిస్తూ వినియోగదారుల విశ్వాసాన్ని పొందాలని సూచించారు."కస్టమర్ల సంతృప్తే వ్యాపార విజయానికి మూలం. నాణ్యమైన ఉత్పత్తులను సరసమైన ధరలకు అందించడం ద్వారా మంచి పేరు సంపాదించుకోవాలి" అని ఆయన అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో,డిసిసి జనరల్ సెక్రెటరీ,నిమ్మ విజయకుమార్ రెడ్డి,జూలూరు సుధాకర్,మున్సిపల్ కౌన్సిలర్లు,గడ్డమీది మహేష్,మాజీ కౌన్సిలర్లు,పంపరి శ్రీనివాస్, జమీల్,చాట్ల వంశీ, పిడుగు సాయిబాబా, రంగ రమేష్ గౌడ్, యూత్ నాయకులు, శశి,మున్ను అరుణ్, రాహుల్, చంద్రశేఖర్,ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.








## తొలి బోనం కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో కాలనీవాసులతో పాల్గొన్నా టి పి సి సి ప్రధాన కార్యదర్శి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలో నిర్వహించిన తొలి బోనం కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి తన కుటుంబ సభ్యులు, కాలనీ వాసులతో కలిసి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనం సమర్పించి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. అమ్మవారి కటాక్షంతో రాష్ట్రంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని, కామారెడ్డి పట్టణ ప్రజలందరూ ఎల్లప్పుడూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ కుటుంబ సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు.



## కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి.

### ఎస్ఎఫ్ఐ కాకినాడ నగర కమిటీ డిమాండ్

**నీలగిరి వార్త:**

: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కాకినాడ నగర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ గారి విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని. నీట్ పేపర్ లీకేజీ ద్వారా 11 మంది విద్యార్థులు మరణించడం. దీనిపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా అధ్యక్ష నగర కార్యదర్శి సిహెచ్ లావరాజు, పి.సత్యం మాట్లాడుతూ నీట్ ప్రశ్నాపత్రం లిక్ అయినా సరే కేంద్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని దేశంలో విద్యారంగంలో అనేక సమస్యలపై పోరాటం చేస్తున్నటువంటి వాంగ్ చుక్ ఢిల్లీ జంతర్ మంతర్ లో 21 రోజులు పాటు ఆమరణ నిరాహార దీక్ష చేస్తే కేంద్ర ప్రభుత్వ వైఖరి కనీసం ఆయనతో చర్చలు చేయలేని పరిస్థితిలో ఉంది అని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం డిల్లి పోలీసులతో వాంగ్ చుక్ ను శనివారం ఉదయం పోలీసులు ఆయనని బలవంతంగా దీక్ష నుంచి హాస్పిటల్ కి తరలించడం ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసి దిశగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని,ప్రభుత్వం వెంటనే సోనం వాంగ్‌చుక్‌పై ఉన్న చర్యలను ఉపసంహరించుకొని, విద్యార్థుల సమస్యలపై చర్చించి న్యాయమైన పరిష్కారం చూపాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎమ్.గంగాసూరిబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు వాసుదేవ్,కాకినాడ నగర అధ్యక్షులు బి. గమనివేలు, సత్యం,నగర ఉపాధ్యక్షులు పుష్ప, కరుణ్, సహాయ కార్యదర్శిలు మణికంఠ, సాత్విక, నగర నాయకులు అలేఖ్య, యశ్వంత్, జ్యోతి, మోహన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అవకాశాల కోసం అన్నింటికీ ఒప్పుకోను: కాజల్ ఆసక్తికర వ్యాఖ్యలు



మనసు చెప్పిందే వింటానంటున్న కాజల్ అగర్వాల్ అవకాశాల కోసం అన్నింటికీ యస్ చెప్పనని స్పష్టం తల్లి అయ్యాక కథల ఎంపికలో మరింత జాగ్రత్తగా ఉంటున్నానని వెల్లడి కొడుకు గర్వపడేలా సినిమాలు చేయడమే లక్ష్యమని వ్యాఖ్య సోషల్ మీడియాను 'బ్రెయిన్ పాయిజనింగ్' అని అభివర్ణన చిత్ర పరిశ్రమలో రెండు దశాబ్దాలుగా రాణిస్తున్న ప్రముఖ నటి కాజల్ అగర్వాల్.. కెరీర్, వ్యక్తిగత జీవితం పట్ల తన దృక్పథం ప్రస్తుతం పూర్తిగా మారిందని వెల్లడించారు. మాతృత్వపు మాధుర్యాన్ని ఆస్వాదిస్తున్న తాను, ఇప్పుడు మనసుకు నచ్చని విషయాలకు నిర్మొహమాటంగా 'నో' చెబుతున్నానని స్పష్టం చేశారు. కేవలం అవకాశాల కోసమే ప్రతిదానికి 'యస్' చెప్పాల్సిన అవసరం లేదని ఆమె అభిప్రాయపడ్డారు.నలభై ఏళ్ల వయసులో అడుగుపెట్టి, నాలుగేళ్ల కుమారుడు నీల్‌కు తల్లిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న తరుణంలో తన ఆలోచనా విధానంలో మార్పులు వచ్చాయని కాజల్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. "ప్రస్తుతం ఏదైనా కథ వింటున్నప్పుడు ఒక తల్లిగా ఆలోచిస్తున్నాను. భవిష్యత్తులో నా కుమారుడు 'ఇది మా అమ్మ సినిమా' అని గర్వంగా చెప్పుకునేలా ఉండాలని కోరుకుంటున్నాను" అని ఆమె తెలిపారు. కెరీర్ తొలినాళ్లలో శరీరాకృతి, పాత్రల విషయంలో ఒత్తిళ్లకు తలొగ్గినప్పటికీ, ఇప్పుడు అలాంటి వాటికి ఆస్కారం ఇవ్వనని స్పష్టం చేశారు.ప్రస్తుతం తాను నటిస్తున్న బాలీవుడ్ చిత్రం 'ది ఇండియన్ స్టోరీ'లో న్యాయవాది అర్చన పాత్రను పోషిస్తున్నట్లు కాజల్ వివరించారు. తన శారీరక, మానసిక దృఢత్వానికి నిత్యం చేసే యోగా, వారానికి రెండుసార్లు చేసే వెయిట్ ట్రైనింగ్ మరియు శాకాహారమే ప్రధాన కారణమని ఆమె పేర్కొన్నారు. ఆరోగ్యమే అత్యంత ముఖ్యమని, మిగతావన్నీ ఆ తర్వాతేనని ఆమె హితవు పలికారు.సోషల్ మీడియాను 'బ్రెయిన్ పాయిజనింగ్' (మెదడుకు విషం) తో పోల్చిన కాజల్.. మానసిక ప్రశాంతత కోసం దానికి సాధ్యమైనంత దూరంగా ఉండటమే శ్రేయస్కరమని సూచించారు. నటి దీపికా పదుకొణె ప్రతిపాదించిన ఎనిమిది గంటల పని విధానానికి తాను మద్దతు తెలుపుతున్నానని, తన ఒప్పంద పత్రాల్లోనూ ఇటువంటి నిబంధనలను చేర్చుతానని వెల్లడించారు. అంతేకాకుండా, ఆదివారాలను పూర్తిగా తన కుటుంబానికే కేటాయిస్తానని ఆమె స్పష్టం చేశారు.



# సినిమా వార్తలు

# ఉన్మాదం'...

## మలయాళం నుంచి వెన్నులో వణుకు పుట్టించే హారర్ మూవీ!




లయాళ చిత్ర పరిశ్రమ నుంచి మరో అద్భుతమైన ఇన్వెస్టిగేటివ్ హారర్ థ్రిల్లర్ రాబోతోంది. విభిన్నమైన కథలతో ఆకట్టుకునే మాలీవుడ్ నుంచి వస్తున్న ఈ సినిమా పేరు 'ఉన్మాదం'. ప్రముఖ నటుడు కుంచాకో బోబన్, లిజోమోల్ జోస్ ప్రధాన పాత్రలలో నటించిన ఈ చిత్రానికి కిరణ్ దాస్ దర్శకత్వం వహించారు. తాజాగా విడుదలైన ఈ చిత్ర అధికారిక ట్రైలర్, ప్రేక్షకులలో విపరీతమైన ఆసక్తిని రేకెత్తిస్తోంది. ముఖ్యంగా హారర్, థ్రిల్లర్ ప్రియులను ఇది విపరీతంగా ఆకట్టుకుంటోంది.ట్రైలర్ ప్రకారం, కథ చాలా ఉత్కంఠభరితంగా సాగనుంది. కొంగడ్ పోలీస్ స్టేషన్‌లోని 'కేస్ నంబర్ 174' గురించి హీరో (కుంచాకో బోబన్) తన పై అధికారిని అడగడంతో ట్రైలర్ మొదలవుతుంది. ఆ ఫైల్‌ను ముట్టుకోవడానికి కూడా స్టేషన్‌లోని ప్రతి ఒక్కరూ భయపడుతున్నారని హీరో చెప్పడం కథలోని మిస్టరీని పరిచయం చేస్తుంది. "పాతిపెట్టిన ప్రతి నిజానికి, తన గొంతును కనుగొనే మార్గం ఉంటుంది" అనే క్యాప్షన్‌తో మేకర్స్ ట్రైలర్‌ను పంచుకున్నారు.ఆరేళ్ల క్రితం జరిగిన ఈ కేసులో పోలీసులు సాధారణంగా అడిగే 'ఎవరు, ఎప్పుడు, ఎక్కడ, ఎలా, ఎందుకు' అనే ప్రశ్నలకు లభించిన సమాధానాలలో ఏదీ అనుమానం కలిగించకపోవడమే ఈ కేసులోని అసలు చిక్కుముడి అని పై అధికారి వివరిస్తారు. ఈ కేసును మళ్లీ తిరగదోడటం ప్రమాదకరమని, ప్రయత్నించిన వారంతా ఇబ్బందుల్లో పడ్డారని హీరోయిన్ (లిజోమోల్ జోస్) హీరోను హెచ్చరిస్తుంది. అయినా కూడా హీరో ఆ ఫైల్‌ను ఓపెన్ చేస్తాడు. ఈ విషయం పై అధికారులకు తెలిస్తే ఉద్యోగం కూడా పోయే ప్రమాదం ఉంటుంది.ఈ కేసులో దెయ్యాలు, ఆత్మలు ఉన్నాయని కింది స్థాయి పోలీసులు బలంగా నమ్ముతుంటే, పై అధికారులు మాత్రం మూఢనమ్మకాలుగా కొట్టిపారేస్తుంటారు. ట్రైలర్‌లో ఓ పంచమి రాత్రి జరిగే భయానక సంఘటనలు, వెంట్రుకవాసిలో చావు నుంచి హీరో తప్పించుకోవడం వంటి థ్రిల్లింగ్ సన్నివేశాలు సినిమాపై అంచనాలను పెంచుతున్నాయి.మొత్తం మీద 'ఉన్మాదం' ట్రైలర్ ఒక పక్క ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్‌గా, మరోపక్క వెన్నులో వణుకు పుట్టించే హారర్ డ్రామాగా సినిమాపై భారీ అంచనాలను క్రియేట్ చేస్తోంది. పనోరమా స్టూడియోస్ బ్యానర్‌పై కుమార్ మంగత్ పాఠక్, అభిషేక్ పాఠక్ నిర్మించిన ఈ చిత్రానికి ముజీబ్ మజీద్ సంగీతం అందించారు. ఈ సినిమా జూలై 31న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

## నాకు ఎవరి అనుమతి అక్కర్లేదు... ఇక నా జీవితం నాదే: అనుపమ పరమేశ్వరన్

ఇకపై ఎలాంటి అనుమతులు, భయాలు ఉండవంటూ అనుపమ సంచలన పోస్ట్ ప్రశాంతత తనను వెతుక్కుంటూ వచ్చిందని ఇన్‌స్టాగ్రామ్‌లో వెల్లడి ఇన్నాళ్లు తనకు అండగా నిలిచిన అభిమానులకు ధన్యవాదాలు శర్వానంద్‌తో కలిసి నటిస్తున్న 'భోగి' సినిమాలో కనిపించనున్న అనుపమ ఈ చిత్రంలో కందుల సులోచన రాణి అనే పల్లెటూరి యువతి పాత్రలో నటన ప్రముఖ నటి అనుపమ పరమేశ్వరన్ సోషల్ మీడియాలో ఒక ఆసక్తికరమైన, భావోద్వేగ పోస్ట్ చేశారు. తనకు శాంతి దొరికిందని, ఇకపై ఎలాంటి అనుమతులు తీసుకోవాల్సిన అవసరం లేదని, భయపడాల్సిన పనిలేదని స్పష్టం చేశారు. "నా గొంతుకను నేనే ఎంచుకుంటా" అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు

చర్చనీయాంశమయ్యాయి. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె రాస్తూ, "కొన్నిసార్లు శాంతిని కనుగొనడానికి కొన్నింటిని వదిలేయాల్సి ఉంటుంది. ఈ రోజు నాకు ఆ శాంతి దొరికింది. ఈ రోజు నుంచి నా గొంతుకను, నా

జీవితాన్ని నేనే ఎంచుకుంటాను. ఇకపై అనుమతులు లేవు, భయాలు లేవు. నన్ను నేను వెతుక్కుంటూ నా జీవితాన్ని ప్రేమిస్తున్నాను" అని పేర్కొన్నారు. చాలా కాలంగా చెప్పాలనుకున్న విషయాన్ని ఇప్పుడు చెబుతున్నానని, ఇంతకాలం దాన్ని చెప్పేందుకు తనను అనుమతించలేదని ఆమె అన్నారు. అభిమానులందరికీ "ఐ లవ్యూ" చెప్పారు. తనపై నమ్మకం ఉంచి, అండగా నిలిచిన అభిమానులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ప్రతి సందేశం, ప్రతి ప్రార్థన తనకు అవసరమైన సమయంలో చేరాయని పేర్కొన్నారు. తనను తిరిగి తన దగ్గరకు చేర్చినందుకు యూనివర్స్‌కు కృతజ్ఞతలు తెలిపారు. స్వేచ్ఛను, తనను తాను ఎంచుకోవడాన్ని సంపూర్ణంగా స్వీకరిస్తున్నట్లు అనుపమ తన పోస్ట్‌ను ముగించారు. ఇక అనుపమ కెరీర్ విషయానికొస్తే, ప్రస్తుతం ఆమె శర్వానంద్ హీరోగా, సంపత్ నంది దర్శకత్వంలో వస్తున్న యాక్షన్ డ్రామా 'భోగి'లో నటిస్తున్నారు. ఈ చిత్రంలో ఆమె కందుల సులోచన రాణి అనే పాత్రలో కనిపించనున్నారు. సులోచన పల్లెటూరి యువతిగా, ప్రకృతితో మమేకమయ్యే బలమైన పాత్రలో కనిపిస్తారని తెలుస్తోంది. ఈ సినిమాలో శర్వానంద్ 'గంగ' అనే పాత్రలో నటిస్తున్నట్లు గతంలోనే

మేకర్స్ ప్రకటించారు



## రామాయణం సినిమా కాదు.. భారత్‌ను ప్రపంచానికి పరిచయం చేసే ప్రయాణం: రకుల్

'రామాయణం'పై రకుల్ భావోద్వేగ పోస్ట్ శూర్పణఖ పాత్రలో రకుల్ రాముడిగా రణ్‌బీర్, సీతగా సాయి పల్లవి రావణుడిగా యశ్ రెండు భాగాలుగా విడుదల ప్రతిష్మాత్మకంగా తెరకెక్కుతున్న 'రామాయణం' చిత్రంలో భాగం కావడం తనకు గర్వకారణమని హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ పేర్కొంది. ఇది కేవలం ఓ సినిమా కాదని, భారత చరిత్ర, సంస్కృతి, వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేసే గొప్ప ప్రయాణమని చెప్పింది. ఈ చిత్రంతో ప్రేక్షకులు ఓ అద్భుతమైన ప్రపంచంలోకి అడుగుపెట్టబోతున్నారని తెలిపింది. ఢిల్లీలో ఇటీవల జరిగిన 'రామాయణం' ట్రైలర్ లాంచ్ కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలను రకుల్ ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకుంది. ఈ సందర్భంగా తన ఆనందాన్ని అభిమానులతో పంచుకుంటూ.. ఇంత భారీ స్థాయి చిత్రంలో భాగం కావడం జీవితాంతం గుర్తుండిపోయే అనుభూతిగా అభివర్ణించింది. భారత్‌కు ప్రపంచ వేదికపై ప్రాతినిధ్యం వహిస్తున్న భావన మాటల్లో చెప్పలేనిదని తన పోస్టులో పేర్కొంది. నితేశ్ తివారీ తెరకెక్కిస్తున్న ఈ పౌరాణిక చిత్రంలో రకుల్ ప్రీత్ సింగ్ శూర్పణఖ పాత్రలో కనిపించనుంది. రావణాసురుడి సోదరిగా కథలో కీలక పాత్ర పోషించనున్న ఆమె లుక్‌పై ఇప్పటికే ఆసక్తి నెలకొంది. ఈ చిత్రంలో శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్ నటిస్తున్నారు. రెండు భాగాలుగా రూపొందుతున్న ఈ చిత్రంలో తొలి భాగాన్ని 2026 దీపావళికి విడుదల చేయనున్నారు. రెండో భాగం 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది. భారీ బడ్జెట్‌తో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ సినిమాను నిర్మిస్తున్నారు.



# SPORT NEWS

## ఈ పోరాటం చాల్లేదు...

### ఆఖరి వన్డేలో టీమిండియా ఓటమి, సిరీస్ ఇంగ్లండ్ కైవసం

మూడో వన్డేలో భారత్‌పై ఇంగ్లండ్ 27 పరుగుల తేడాతో విజయం 2-1 తేడాతో వన్డే సిరీస్‌ను కైవసం చేసుకున్న ఆతిథ్య జట్టు భారీ ఛేదనలో రోహిత్ శర్మ (138) అద్భుత శతకం నాలుగు వికెట్లతో భారత్ పతనాన్ని శాసించిన శామ్ కరన్ ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో బెన్ డకెట్ (141) భారీ సెంచరీ లార్డ్స్ వేదికగా జరిగిన ఆఖరి వన్డేలో టీమిండియా పోరాడి ఓడింది. భారీ లక్ష్య ఛేదనలో రోహిత్ శర్మ, కెప్టెన్ శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ అద్భుతంగా రాణించినా విజయం దక్కలేదు. 388 పరుగుల కొండంత లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్, 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 360 పరుగులు మాత్రమే చేసి 27 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను ఇంగ్లండ్ 2-1 తేడాతో సొంతం చేసుకుంది.భారీ లక్ష్య ఛేదనలో టీమిండియాకు ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ అద్భుతమైన శుభారంభం ఇచ్చారు. ముఖ్యంగా రోహిత్ (110 బంతుల్లో 138; 17 ఫోర్లు, 5 సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగి అద్భుత శతకంతో అలరించాడు. అతనికి జతగా గిల్ (84 బంతుల్లో 77) కూడా బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 147 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి గెలుపుపై ఆశలు రేపారు. గిల్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ (60 బంతుల్లో 74) కూడా దూకుడుగా ఆడాడు. రోహిత్‌తో కలిసి రెండో వికెట్‌కు 113 పరుగులు జోడించి స్కోరుబోర్డును నడిపించాడు.అయితే, కీలక సమయంలో రోహిత్.. బెతెల్ బౌలింగ్ లో ఔటవ్వడంతో మ్యాచ్ స్వరూపం మారిపోయింది. మ్యాచ్ ఇక్కడే మలుపు తిరిగింది. ఆ తర్వాత వచ్చిన ఇషాన్ కిషన్ (14), శ్రేయస్ అయ్యర్ (0) స్వల్ప వ్యవధిలో ఔటయ్యారు. ఈ దశలో ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ శామ్ కరన్ విజృంభించాడు. కీలకమైన కోహ్లీ వికెట్‌తో పాటు ఇషాన్, శ్రేయస్, అక్షర్ పటేల్‌లను ఔట్ చేసి భారత్‌ను కోలుకోలేని దెబ్బ తీశాడు. దీంతో గెలుపు దిశగా సాగుతున్న భారత్ ఒక్కసారిగా పీకల్లోతు కష్టాల్లో పడింది. కేఎల్ రాహుల్ (12) కూడా నిరాశపరిచాడు. చివర్లో గుర్నూర్ బ్రార్ (18లి), అర్ష్‌దీప్ సింగ్ (15లి) వేగంగా ఆడే ప్రయత్నం చేసినా, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఇంగ్లండ్ బౌలర్లలో శామ్ కరన్ 4 వికెట్లు పడగొట్టాడు. అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్, నిర్ణీత 50 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 387 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్ బెన్ డకెట్ (141) అద్భుత శతకంతో కదంతొక్కగా, మరో ఓపెనర్ జాకబ్ బెథెల్ (91) తృటిలో సెంచరీ చేజార్చుకున్నాడు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 192 పరుగుల భారీ భాగస్వామ్యం అందించారు. చివర్లో జో రూట్ (74లి) అజేయంగా నిలవగా, జోస్ బట్లర్ (13 బంతుల్లో 41) ఆకాశమే హద్దుగా చెలరేగి జట్టు స్కోరును 380 పరుగులు దాటించాడు. భారత బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ 2 వికెట్లు తీశాడు.

## లార్డ్స్ లో రోహిత్ శర్మ సెంచరీ...

### ఇంగ్లండ్ కు దీటుగా బదులిస్తున్న భారత్



క్రికెట్ మక్కాగా భావించే లార్డ్స్ మైదానంలో భారత ఓపెనర్ రోహిత్ శర్మ అద్భుత శతకంతో కదం తొక్కాడు. ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడో వన్డేలో 388 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో టీమిండియాకు అండగా నిలిచాడు. తన క్లాసిక్ బ్యాటింగ్‌తో ఇంగ్లండ్ బౌలర్లపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శిస్తూ, కేవలం 85 బంతుల్లోనే 11 ఫోర్లు, 4 సిక్సర్ల సహాయంతో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ శతకంతో భారీ ఛేదనలో భారత్‌ను పటిష్ఠ స్థితిలో నిలబెట్టాడు. వన్డేల్లో రోహిత్ శర్మకు ఇది 34వ శతకం.అంతకుముందు, టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్ నిర్ణీత 50 ఓవర్లలో కేవలం 3 వికెట్ల నష్టానికి 387 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఇంగ్లండ్ బ్యాటర్లు బెన్ డకెట్ (141), జాకబ్ బెథెల్ (91) అద్భుత ఇన్నింగ్స్‌లతో చెలరేగారు. తొలి వికెట్‌కు 192 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి భారీ స్కోరుకు బలమైన పునాది వేశారు. చివర్లో జో రూట్ (74 నాటౌట్), కెప్టెన్ జోస్ బట్లర్ (13 బంతుల్లో 41 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్‌లతో స్కోరును 380 పరుగులు దాటించారు. భారత బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ రెండు వికెట్లు తీయగా, మిగతా వారందరూ భారీగా పరుగులు సమర్పించుకున్నారు.అనంతరం 388 పరుగుల ఛేదనకు దిగిన భారత్‌కు ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ అద్భుత ఆరంభాన్ని ఇచ్చారు. తొలి వికెట్‌కు 147 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పారు. కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడిన గిల్

ఇంగ్లండ్‌తో
మూడో వన్డేలో రోహిత్ శర్మ
అద్భుత బ్యాటింగ్
388 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో దూకుడుగా
ఆడుతున్న భారత్
లార్డ్స్ మైదానంలో 85 బంతుల్లోనే శతకం పూర్తి
చేసుకున్న రోహిత్
శుభ్‌మన్ గిల్‌తో కలిసి తొలి వికెట్‌కు 147
పరుగుల భారీ భాగస్వామ్యం
అంతకుముందు ఇంగ్లండ్ 3 వికెట్లకు
387 పరుగుల భారీ స్కోరు

8 4 బంతుల్లో 77 పరుగులు చేసి ఆదిల్ రషీద్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీతో కలిసి రోహిత్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపిస్తున్నాడు.తాజా సమాచారం అందేసరికి భారత్ 30.5 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 202 పరుగులు చేసింది. రోహిత్ శర్మ (102), విరాట్ కోహ్లీ (19) క్రీజులో ఉన్నారు. భారత్ విజయానికి ఇంకా 186 పరుగులు చేయాల్సి ఉండగా, 9 వికెట్లు చేతిలో ఉండటంతో విజయంపై ధీమాతో ఉంది.



## రోడ్డు ప్రమాదంలో అమెరికా బాక్సర్ దుర్మరణం..!

అమెరికా మహిళల బాక్సింగ్‌లో రాణిస్తున్న హన్నా రాప్ దుర్మరణం చెందింది. జూలై 18, శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో 26 ఏళ్ల హన్నా కన్నుమూసింది. టెక్సాస్‌లో సైకిల్ తొక్కుతుండగా ఓ కారు ఆమెను బలంగా ఢీకొట్టింది. దాంతో, తీవ్రంగా గాయపడిన హన్నా ప్రాణాలు కోల్పోయింది. బాక్సర్ మృతికి కారణమైన కారు డ్రైవర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.బ్రాజోస్ కౌంటీ షెరిఫ్స్ ఆఫీస్ కథనం ప్రకారం.. ఉదయం 10 గంటల సమయంలో సైక్లింగ్ చేస్తున్న హన్నా రాప్‌ను కారు ఢీకొట్టింది. అతివేగంగా దూసుకొచ్చిన కారు.. ఇద్దరు సైక్లిస్టులను దాటి హన్నా సైకిల్‌ను తాకింది. ప్రమాదం తీవ్రతకు రక్తమోడిన బాక్సర్‌కు వెంటనే ప్రథమ చికిత్స అందించి ఆస్పత్రికి తీసకెళ్లారు. హాస్పిటల్లో చికిత్స పొందుతూ హన్నా ప్రాణాలు విడిచింది. కేసు నమోదు చేశామని, దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

ఫిఫా
ప్రపంచకప్ 2026 ఫైనల్లో
అర్జెంటీనా, స్పెయిన్ అమీతుమీ
వరుసగా రెండోసారి కప్పు గెలవాలని చూస్తున్న
మెస్సీ సేన
16 ఏళ్ల నిరీక్షణకు తెరదించి రెండో టైటిల్ కొట్టాలని
స్పెయిన్ పట్టుదల
అందరి దృష్టి 39 ఏళ్ల మెస్సీ, 19 ఏళ్ల యువ
సంచలనం యమాల్‌పైనే
అర్జెంటీనా అటాకింగ్ వర్సెస్ స్పెయిన్
డిఫెన్స్ మధ్య ఆసక్తికర పోరు

## అర్జెంటీనా అటాకింగా? స్పెయిన్ డిఫెన్స్ మంత్రమా?

## కాసేపట్లో ఫిఫా వరల్డ్ కప్ ఫైనల్

ఫుట్‌బాల్ అభిమానులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్న అతిపెద్ద ఫిఫా ప్రపంచకప్ 2026 తుది అంకానికి చేరుకుంది. న్యూయార్క్‌లోని మెట్‌లైఫ్ స్టేడియం వేదికగా ఈ అర్ధరాత్రి 12.30 గంటలకు ప్రారంభం కానున్న ఫైనల్ సమరంలో... అర్జెంటీనా, స్పెయిన్ జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతున్న అర్జెంటీనా వరుసగా రెండోసారి టైటిల్ గెలిచి చరిత్ర సృష్టించాలని చూస్తుండగా, 16 ఏళ్ల నిరీక్షణకు తెరదించి రెండోసారి ప్రపంచ విజేతగా నిలవాలని స్పెయిన్ పట్టుదలగా ఉంది. ఈ తుది పోరులో అందరి కళ్లూ అర్జెంటీనా కెప్టెన్, ఫుట్‌బాల్ మాంత్రికుడు లియోనల్ మెస్సీపైనే ఉన్నాయి. నాలుగేళ్ల క్రితం ఖతార్‌లో ఫ్రాన్స్‌పై అర్జెంటీనాకు కప్పు అందించి చరిత్ర సృష్టించిన మెస్సీ, అదే మ్యాజిక్‌ను పునరావృతం చేయాలని ఉవ్విళ్లూరుతున్నాడు. 39 ఏళ్ల వయసులో, బహుశా తన కెరీర్‌లో ఇదే ఆఖరి ప్రపంచకప్ ఆడుతున్న మెస్సీ, ఈ టోర్నీలోనూ అద్భుత ఫామ్‌తో జట్టును ముందుండి నడిపిస్తున్నాడు. ఇప్పటివరకు 8 గోల్స్, 4 కీలక అసిస్ట్‌లతో జట్టును అజేయంగా ఫైనల్‌కు చేర్చాడు. 1962లో బ్రెజిల్ తర్వాత వరుసగా రెండు ప్రపంచకప్‌లు గెలిచిన జట్టుగా అర్జెంటీనాను నిలబెట్టి, తన కెరీర్‌కు ఘనమైన వీడ్కోలు పలకాలని మెస్సీ భావిస్తున్నాడు. అయితే, మెస్సీ కలను అడ్డుకోవడానికి స్పెయిన్ యువ సంచలనం, 19 ఏళ్ల లామిన్ యమాల్ సిద్ధంగా ఉన్నాడు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, 2007లో మెస్సీ ఒక పసికందుగా ఉన్న యమాల్‌ను చేతుల్లోకి తీసుకుని ఫొటో దిగాడు. అప్పుడు తాను ఎత్తుకున్న పిల్లాడే, ఇప్పుడు ప్రపంచకప్ ఫైనల్ ప్రత్యర్థిగా నిలుస్తాడని బహుశా ఊహించి ఉండడు. యమాల్‌తో పాటు ఉక్కుగోడ లాంటి స్పెయిన్ డిఫెన్స్ కూడా అర్జెంటీనాకు పెద్ద సవాల్ అని చెప్పొచ్చు. రోడ్రి నేతృత్వంలోని స్పెయిన్, ఈ టోర్నీలో ప్రత్యర్థులకు అతి తక్కువ అవకాశాలు ఇచ్చింది. ఇప్పటివరకు కేవలం ఒకే ఒక్క గోల్ సమర్పించుకుందంటే వారి రక్షణ శ్రేణి ఎంత దుర్భేద్యంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ టోర్నీ ఆరంభం నుంచి స్పెయిన్ జట్టు సమష్టిగా రాణిస్తోంది. మైకెల్ ఒయార్జాబల్ 5 గోల్స్‌తో జట్టు టాప్ స్కోరర్‌గా నిలవగా, కెప్టెన్ రోడ్రి మిడ్‌ఫీల్డ్‌ను తన నియంత్రణలో ఉంచుతున్నాడు. యమాల్ తన వేగంతో ప్రత్యర్థులను ముప్పుతిప్పలు పెడుతున్నాడు. 2010లో చివరిసారి కప్పు గెలిచిన స్పెయిన్, ఈసారి గెలిచి తమ ఖాతాలో రెండో ఫిఫా టైటిల్ వేసుకోవాలని పట్టుదలగా ఉంది. ఈ ఫైనల్ రెండు విభిన్నమైన ఆట శైలుల మధ్య పోరుగా కూడా నిలవనుంది. స్పెయిన్ కోచ్ లూయిస్ డి ఫ్లుయెంటె జట్టు, బంతిని తమ ఆధీనంలో ఉంచుకుంటూ ఆడే 'టికీ-టకా' శైలికి మరిన్ని దాడులు జోడించి ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెడుతోంది. మరోవైపు, కోచ్ లియోనల్ స్కలోని నేతృత్వంలోని అర్జెంటీనా జట్టు, నిరంతర దాడులతో, ప్రత్యర్థి డిఫెన్స్‌ను ఛేదిస్తూ దూకుడుగా ఆడుతోంది. మ్యాచ్ వివరాలు తేదీ మరియు సమయం: భారత కాలమానం ప్రకారం జులై 19 అర్ధరాత్రి 12:30 గంటలకు వేదిక: మెట్‌లైఫ్ స్టేడియం, న్యూయార్క్ రిఫరీ: స్లావ్‌కో విన్‌సిచ్ లైవ్ స్ట్రీమింగ్: జీ5 యాప్ మరియు వెబ్‌సైట్‌లో వివిధ భాషల్లో వీక్షించవచ్చు. యునైటెడ్8 స్పోర్ట్స్ ఛానళ్లలో ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. రెండు జట్ల వివరాలు: స్పెయిన్ జట్టు: గోల్‌కీపర్లు: ఉనై సైమన్, డేవిడ్ రాయా, జోన్ గార్సియా డిఫెండర్లు: పెడ్రో పోరో, మార్కోస్ లోరెంటె, ఐమెరిక్ లాపోర్టే, పావ్ క్యూబార్సీ, మార్క్ ప్యూబిల్, ఎరిక్ గార్సియా, మార్క్ కుకురెల్లా, అలెగ్జాండ్రో గ్రిమాల్డో మిడ్‌ఫీల్డర్లు: రోడ్రిగో హెర్నాండెజ్, మార్టిన్ జుబిమెండి, పెడ్రి గొంజాలెజ్, ఫాబియన్ రూయిజ్, మైకెల్ మెరినో, పాబ్లో పేజ్ 'గావి', అలెక్స్ బయేనా ఫార్వర్డ్స్: మైకెల్ ఒయార్జాబల్, లామిన్ యమాల్, ఫెర్రాన్ టోర్రెస్, బోర్జా ఇగ్లేసియాస్, డాని ఓల్మో, విక్టర్ మునోజ్, నికో విలియమ్స్, యెరెమీ పిన్ అర్జెంటీనా జట్టు: గోల్‌కీపర్లు: ఎమిలియానో మార్టినెజ్, గెరోనిమో రుల్లీ, జువాన్ ముసో డిఫెండర్లు: నహుయెల్ మోలినా, గొంజానో మాంటియెల్, క్రిస్టియన్ రొమెరో, లియోనార్డో బలేర్డి, నికోలస్ ఒటమెండి, లిసాండ్రో మార్టినెజ్, నికోలస్ ట్యాగ్లియాఫికో, ఫకుండో మదీనా మిడ్‌ఫీల్డర్లు: లియాండ్రో పరేడెస్, అలెక్సిస్ మాక్ అలిస్టర్, రోడ్రిగో డి పాల్, జియోవాని లో సెల్సో, ఎక్సెక్యెల్ పలాసియోస్, ఎంజో ఫెర్నాండెజ్, వాలెంటిన్ బార్కో ఫార్వర్డ్స్: లియోనల్ మెస్సీ, జూలియన్ అల్వారెజ్, లౌటారో మార్టినెజ్, థియాగో అల్మాడా, నికోలస్ పాజ్, నికోలస్ గొంజాలెజ్, గియులియానో సిమియోన్, జోస్ మాన్యువల్ లోపెజ్

